
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 15, డిసెంబర్ 2023 16 పేజీలు





16వ పేజీలో...

## కూర్మావతారంలో భక్తులకు అభయమిచ్చిన రామయ్య

-నేడు వరాహావతారంలో దర్శనమివ్వనున్న భద్రాద్రి రామయ్య



# ఫైటర్స్

2లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

అధికార పక్షంపై పేగులు తెగేదాకా పోరాడిన కాంగ్రెస్ క్యాడర్ కృషి ఫలించింది. పోలీసుల నిర్బంధాలు... అక్రమ కేసులకు సైతం వెరువక ఎదురొడ్డి పోరాడిన నేతల కల సాకారమైంది. అధికార మార్పిడి తర్వాత నేతల చుట్టూ చేరే భజన బృందాల మాటెలా ఉన్నా ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసిన ఎందరో నేతల త్యాగం ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని తెచ్చి పెట్టింది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పటిష్టమైన క్యాడరే పునాదులుగా జిల్లాలో తన బలాన్ని నిరూపించుకుంటూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ వారిని కంటికి రెప్పలా కాపాడుకోవటంలో మాత్రం ఎప్పుడూ విమర్శల పాలవుతూ వచ్చింది. అయితే ప్రస్తుతం మాత్రం పార్టీ కోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పదవుల్లో పెద్ద పీట వేయబోతుందన్న సంకేతాలు క్యాడర్‌లో నూతనోత్సహాన్ని నింపుతున్నాయి.

తొమ్మిదిన్నర ఏళ్ళ తర్వాత కాంగ్రెస్ పార్టీకి మళ్లీ మంచిరోజులొచ్చాయి. ఆ పార్టీ అధికార పీఠంపై చేరడంతో క్యాడర్‌లో నూతనుత్తేజం కనిపిస్తోంది. మంత్రి వర్గ విస్తరణలో సైతం జిల్లాకు గతంలో ఎన్నడూ దక్కనంతగా ప్రాముఖ్యత లభించింది. ఉప ముఖ్యమంత్రిగా మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కకు ప్రభుత్వంలో రెండవ స్థానమైన ఉప ముఖ్యమంత్రి పదవి లభించగా ఖమ్మం, పాలేరు శాసనసభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు రాష్ట్ర కేబినేట్‌లో చోటు కల్పించారు. దీంతో జిల్లాకు ముగ్గురు మంత్రులతో పాటు కీలకమైన శాఖలు సైతం దక్కడంతో హస్తం శ్రేణుల ఆనందానికి అవదులు లేకుండా పోయింది.

అయితే విజయాలు, విజయోత్సవాల మాట ఎలా ఉన్నా కాంగ్రెస్ పార్టీని, నేతలను గెలిపించుకోవడంలో ద్వితీయ శ్రేణి నేతలు చేసిన కృషిని అందరూ అభినందిస్తున్నారు. ముఖ్యంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెసన పార్టీలో చేరిన తర్వాత జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నేతలెందరో అధికార బీఆర్ఎస్‌కు టార్గెట్‌గా మారిపోయారు. ముఖ్యంగా ఖమ్మం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల్లో అప్పటి అధికార పార్టీ నేతలు





2వ పేజీలో...

## పదవీ బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, ప్రభాతవార్త**

రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు,



9వ పేజీలో...

## స్కూల్ గేమ్స్ జాతీయ క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం, డిసెంబర్ 14 – ప్రభాతవార్త:** 67వ జాతీయస్థాయి పాఠశాలల క్రీడలకు ఎంపికైన జిల్లాకు చెందిన అథ్లెటిక్స్, కరాటే క్రీడాకారులను కలెక్టర్ ప్రియాంక ఆల అభినందించారు. గురువారం ఐడీవోసీని సమావేశ మందిరంలో ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొన్నారు.



5వ పేజీలో...

## తెలిసీ తెలియని వైద్యంతో నిండు ప్రాణం బలి

**యాంటీబయోటిక్ ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి**

ఆర్ఎంపీ సూర్యప్రకాష్ వైద్యమే తన భర్తను చంపిందంటూ భార్య రోధన

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఘటన

# ఫైటర్స్

(మొదటి పేజీ తరువాయి..)

అవలంభించిన అణచివేత ధోరణి ఎందరో కాంగ్రెస్ నేతలను జైళ్ళపాలు చేసింది. పదుల సంఖ్యలో కేసులు, పోలీసుల వేధింపులు వెరసి కాంగ్రెస్ నాయకులెందరో తీవ్ర నిర్బంధాల నడుమ కూడా కాంగ్రెస్ పార్టీ కోసం నరాలు తెగేదాకా పోరాడారనడంలో అతిశయోక్తి లేదు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరులుగా ఉన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మువ్వా విజయబాబు టార్గెట్‌గా అధికార పార్టీ అన్ని వైపుల నుండి దాడి ప్రారంభించింది. ఈ నేపథ్యంలో బ్రహ్మయ్యపై మణుగూరులో భౌతిక దాడి సైతం జరిగింది. వివాదరహితుడిగా పేరున్న బ్రహ్మయ్యపై ఒక పంచాయతీ నెపంతో చేసిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించారు. దాడి చేసిన వ్యక్తులే తిరిగి ఆయనపై కేసులు పెట్టగా నాన్ బెయిలబుల్ సెక్షన్లు పెట్టి మరీ పోలీసులు కేసు నమోదు చేశారు. మరో వైపు డిసిసిబిలో గతంలో అక్రమాలు జరిగాయంటూ అందుకు బాధ్యుడిగా మువ్వా విజయబాబును అరెస్టు చేసే విధంగా కూడా అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకానొక దశలో మువ్వా విజయబాబును హతమార్చుస్తామంటూ కూడా ఖమ్మం నగరంలో పోస్టర్లు వెలియడం కలకలం రేపింది. మరో వైపు ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ పాశత్వకి కొరకరాని కొయ్యగా తయారైన మిక్కిలినేని నరేంద్రపై కూడా నమోదైన కేసులకు అంతే లేకుండా పోయింది.

అధికార పార్టీ నేతల అక్రమాలు, అప్పటి పోలీస్ అధికారుల ప్రమేయంపై నరేంద్ర సోషల్ మీడియా వేదికగా ఒక యుద్ధమే చేశారు. దీంతో మిక్కిలినేని నరేంద్రను టార్గెట్ చేసిన పోలీసులు పెట్టవలసిన ఇబ్బందులన్నీ పెట్టారు. మరో వైపు తమ డివిజన్‌లకునిధులు కేటాయించడంలో అప్పటి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వివక్ష చూపుతున్నారంటూ కార్పొరేషన్ ఎదుట కాంగ్రెస్ కార్పొరేటర్లు ధర్నాకు దిగగా కౌన్సిలర్‌గా ఉన్న మిక్కిలినేని నరేంద్ర భార్య మంజులను ఓ పోలీస్ అధికారి జుట్టు పట్టి లాగడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ విధంగా భార్యభర్తలు ఇంట్లో కంటే ఎక్కువగా పోలీస్ స్టేషన్‌లలోనే గడపాల్సి రావడం వారు ఎదుర్కొన్న వేధింపులకు అద్దం పడుతోంది. అదలా ఉండగా కరుడుగట్టిన కాంగ్రెస్ నేతగా ఖమ్మంలో అధికార పక్షానికి ఎదురొడ్డి పోరాడిన కౌన్సిలర్ ముస్తాఫా సైతం బయట కన్నా జైలు జీవితమే ఎక్కువగా గడపాల్సి వచ్చింది. ముస్తాఫాపై పీడీ యాక్ట్ కేసులు పెట్టడానికి కూడా పోలీసులు వెనుకాడలేదంటే అతనిని అప్పటి అధికార పక్షం ఏ స్థాయిలో టార్గెట్ చేసిందో అర్థం చేసుకోవచ్చు.

అదలా ఉండగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడమే పాపమన్నట్లుగా కామేపల్లి మండలానికి చెందిన మేకల మల్లిబాబు యాదవ్‌ను సైతం అధికార పక్షం ఎన్నో ఇబ్బందులకు గురి చేసింది. పండితాపురం గ్రామంలో జరిగిన స్వల్ప ఘర్షణలో మల్లిబాబును నిందితుడిగా చేర్చి హత్యాయత్నం కేసులు పెట్టడం వేధింపులకు నిదర్శనమవుతోంది. మల్లిబాబు యాదవ్ అరెస్టు సమయంలో పోలీసులు మహిళలని కూడా చూడకుండా భార్య, బిడ్డలను వేధించిన తీరు అందరినీ ఆవేదనకు గురి చేసింది.

మరో వైపు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తరువున అటు పాలేరులో, ఇటు ఖమ్మంలో సోషల్ మీడియా వారియర్‌గా పనిచేసిన పత్తి శ్రీనివాస్‌ను పోలీసులు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. ఒకానొక దశలో ఆయనను ఖమ్మం నుండి బహిష్కరించింతగా నిర్బంధాలు పెరగటంతో కొంతకాలం ఖమ్మం రూరల్ మండలానికి మకాం మార్చారు. సోషల్ మీడియాలో తుమ్మలకు అనుకూలంగా పెట్టిన ప్రతీ పోస్టుకు ఆయన పోలీస్ స్టేషన్‌ల మెట్లు ఎక్కాల్సి వచ్చింది. తుమ్మల నాగేశ్వరరావును నీవు వీడకపోతే నిన్ను మేము వదలలేము అని ఓ పోలీస్ ఉన్నతాధికారే తమపై వస్తున్న రాజకీయ ఒత్తిడులను వెళ్లబోసుకోవడం శ్రీనివాస్ పడిన వేధింపులకు నిదర్శనమవుతోంది. తుమ్మలకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం టిక్కెట్ ఇవ్వగా ఇటు ఖమ్మంలోనూ పత్తి శ్రీనివాస్ ఎన్నో వేధింపుల నడుమ మడమ తిప్పకుండా తుమ్మల గెలుపుకు కృషి చేశారు.

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ భర్త హర్సింగ్ నాయక్ కర్ర పెత్తనాన్ని సహించలేక ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కేంద్రంగా అధికార పక్షం పన్నిన కుట్రలు అన్నీ ఇన్నీ కావు. ఓ వైపు బెదిరింపులు, మరో వైపు ఆయనను పదవి నుండి తొలగించేందుకు తెరచాటు ప్రయత్నాలు వెరసి ఆరు నెలల పాటు ఆయన తీవ్ర మానసిక వేదనను అనుభవించారు. అయితే ఇన్ని నిర్బంధాలు, ప్రతిబంధకాల నడుమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోతే తమ కాలం చెల్లింతుందని తెలిసి కూడా సదరు నేతలు ఎదురొడ్డి పోరాడిన తీరు ఆ పార్టీ విజయానికి దోహదపడిందని చెప్పవచ్చు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తాము నమ్ముకున్న నాయకుల కోసం, పార్టీ కోసం పనిచేసిన నేతలెందరికో ప్రస్తుత ప్రభుత్వంలో కీలక పదవులు దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**భజన బ్యాచ్‌లకు నో ఛాన్స్ :**

పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు తప్ప అధికారం వచ్చాక పూల బుట్టలతో, శాలువాలతో పంచన చేరడానికి వస్తున్న భజన బ్యాచ్ నేతలపై పార్టీ నేతల కన్నా క్యాడర్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించగా, కాంగ్రెస్ క్యాడరన వారిని నేతల గేటు కూడా దాటనివ్వని పరిస్థితి నెలకొంది. నిన్నటి వరకూ అధికార పక్షంలో ఉండి తమను వేధించి ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించజూస్తున్న నేతలకు కాంగ్రెస్ కార్యకర్తలు గట్టిగానే గడ్డి పెడుతున్నారు. ఈ నేపథ్యంలో గతానికి భిన్నంగా మంత్రులు తుమ్మల, పొంగులేటిలు ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. భజన బ్యాచ్‌లను దూరంగా ఉంచడంలో వారు తీసుకుంటున్న జాగ్రత్తలు కాంగ్రెస్‌లో నూతన సాంప్రదాయానికి సంకేతమవుతున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ అందరిది అన్నట్లు ఉండగా ప్రస్తుతం మాత్రం కష్టపడ్డ వారిదే కాంగ్రెస్ అన్న రీతిలో నేతలు సంకేతాలిస్తుండటం ఆ పార్టీకి శుభ పరిణామంగా చెప్పవచ్చు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్మాణ పనుల పర్యవేక్షణ

## నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయ భవనాల నిర్మాణ పనుల్లో వేగవం పెంచి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ అజాం జాహిమిల్ గ్రౌండ్స్‌లో వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ





నిర్మాణ పనులను కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన సముదాయ నిర్మాణం ఫౌండేషన్ లెవల్ పూర్తి చేసుకుని పెంటల్ లెవల్‌కి చేరుకున్నాయని అన్నారు. మ్యాప్‌ను పరిశీలించి దాని ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. రూ.80 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న నిర్మాణ పనులపై ఎప్పటికపుడు సమీక్షలతో త్వరితంగా పూర్తి చేయటానికి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ క్వార్టర్లు నిర్మించే ప్రాంతాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఎస్‌సి నాగేందర్, ఇఇ జితేందర్‌రెడ్డి, డిఇ రాజు, ఏఈ శ్రీకాంత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఈవిఎం గోడౌన్ నిర్మాణ ప్రగతిని పరిశీలించిన కలెక్టర్**

అనంతరం గీసుకొండ మండలం కొనై మాకుల గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకుని ముగింపు దశలో ఉన్న ఈవిఎం గోడౌన్ భవనాన్ని కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకున్నదని, పినిషింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఎస్‌సి నాగేందర్‌రావు, ఇఇ జితేందర్‌రెడ్డి, సంబంధితాధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలెవరూ అధైర్య పడొద్దు అండగా ఉంటా..

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

దేవరుప్పుల, డిసెంబరు 14 ప్రభాతవార్త :

కార్యకర్తలు ఎవరుకూడా అధైర్యపడద్దని మీకు వెన్నంటి నేనుంటానని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి దయాకర్ రావు పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరుకూడా అధైర్యపడద్దని మీకు వెన్నంటి నేనుంటానని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు



అందుబాటులో ఉంటానని, ఎవరైనా నాయకులను, కార్యకర్తలని కాంగ్రెస్ పార్టీ వారు ఇబ్బందిపెడితే వారికి అండగా ఉండి కాపాడుకుంటాన న్నారు. ఎన్నికల తరువాత నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికలకు నాయ కులు, కార్యకర్తలు సిద్ధం కావాలని, పాలకుర్తి నియోజ కవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేసింది మనమేనని, చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్ర మాలు చేశామని, నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని, పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దన్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్టసుఖాలలో అండగా ఉంటానని దయాకర్‌రావు తెలిపారు. సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలు నాయక్, ఆది శ్రీనివాస్, యశస్వినిరెడ్డితో పాటు పలువురు సీనియర్ నాయకులు రేణుకాచౌదరి, రామసహాయం సురేందర్‌రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్అండ్‌బి కార్యదర్శి శ్రీనివాసరాజు, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ కె. అశోక్‌రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జేడీలు జగన్, శ్రీనివాస్, వెంకటరమణ, డిడిలు మధుసూదన్, హష్మి, రాజారెడ్డి, సీఐఈ రాధాకిషన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ పశువుల రవాణాను అడ్డుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

రఘునాథపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :



నిబంధనలకు విరుద్ధంగా పశువులను అక్రమంగా తరలిస్తున్న ముఠా సభ్యులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని కోమల్ల టోల్‌గేట్ వద్ద గురువారం చోటుచేసుకుంది. టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి హైదరాబాద్‌లోని బహుదూరుపుర్క మూడు డీసీఎంలలో సుమారు 68పశువులను తరలిస్తుండగా పక్కా సమాచారంతో టోల్‌గేట్ వద్ద టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు పట్టుకుని తరలిస్తున్న వారి నుంచి మూడు డీసీఎంలు, ఎనిమిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని పశువులను తరలిస్తున్న కాళ్ల క్రిష్ణ (కొత్తగూడెం), గుండాటి చంటి(మంగపేట), తివనపెల్లి నరేందర్(ఏటూరునాగారం), ఎండి.ఇర్ఫాన్(ఏటూరునాగారం), గౌస్(పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం), మెుర్రె కిరణ్(మంగపేట), బానోతు మధు (కోదాడ)లకు చెందిన వారిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూగజీవులను స్వేచ్ఛగా తిరగనీయాలని, నోరులేని పశువులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమంగా కోతకు మండీలకు తరలించరాదని, ఇది చట్టవిరుద్ధమని ఆయన అన్నారు. అక్రమంగా పశువులను తరలిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేష్, రాంబాబు, ఎస్ఐలు శరత్, లవకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణంలో 2018లో సంచలనం కలిగించిన మడుపు పాపాచారి హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్న ముగ్గురికి కోర్టు జీవితఖైదు విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఈ మేరకు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ తీర్పుకు సంబంధించిన వివరాలను తెలిపారు. 2018 అక్టోబర్ 27న స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కాకతీయ గేట్ వద్ద నివాస ముంటున్న మడుపు పాపాచారి ఓ భూ వివాదం నేపథ్యంలో హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు సంబంధించి అశ్వారావుపట పట్టణానికి చెందిన భాట్నా సుబ్రహ్మణ్య అలియాస్ సుబ్బు, భాట్నా నాగ సోమేశ్వరరావు, షేక్ కమురుద్దీన్, భాట్నా చిట్టెమ్మ అనే నలుగురిపై భూమివిషయమై హత్య చేశారని మృతుడి సోదరుడు మడుపు వెంకట రమణ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. దీంతో అప్పటి సిఐ అబ్బయ్య 256/2018, 302, 201 ఐపిసి సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టి చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కోర్టులో విచారణ అనంతరం గురువారం కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ముద్దాయిలైన ఎ1 భాట్నా సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు, ఎ2 భాట్నా సోమేశ్వరరావును. ఎ4 కమ్రుద్దీన్‌లకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు ప్రకటించారు. ఇట్టి కేసులో విచారణ అధికారిగా సిఐ ఎం అబ్బయ్య, కోర్టు లైసెన్ ఆఫీసర్‌గా ఎన్ వీరబాబు, కోర్టు కానిస్టేబుల్‌గా బి నాగేశ్వరరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్గఆ పోసాని రాధాకృష్ణమూర్తిలు వ్యవహరించారు.


## మానుకోటలో ఐడిబిఐ నూతన శాఖ ప్రారంభం



**మహబూబాబాద్, డిసెంబర్14, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని పత్తిపాక రోడ్డులో గురువారం నూతన ఐడిబిఐ బ్యాంకు శాఖ కార్యాలయాన్ని జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ ప్రారంభించారు. అనంతరం వేదపండితుల మద్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంకు 102వ శాఖను మహబూబాబాద్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు, వ్యాపారస్థులు, పారిశ్రామికవేత్తలు బ్యాంకులో నూతన ఖాతాలు ఓపెన్ చేసుకోవచ్చని బ్యాంకు పరిధిలో తక్కువ వడ్డీతో రుణసదుపాయం, వ్యవసాయ రుణం, గృహలోను, కారులోన్స్, లాకర్స్ సదుపాయం, బంగారు ఆభరణాలపై రుణం తదితర అన్నిసౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత వాసులు బ్యాంకు సేవలు వినియోగించుకొని బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు. ప్రజలు ఆదరిస్తేనే బ్యాంకు అభివృద్ధిపతంలో నడుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో అలివేలు, బ్యాంకు రాష్ట్ర ఇంచార్జ్, బ్యాంక్ మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన శ్రీ చరణ్‌రెడ్డి



*కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలో బాధ్యతలు స్వీకరించి కొత్త ఛాంబర్ లోకి గురువారం అడుగుపెట్టిన శుభ సందర్భంగా మర్యాద పూర్వకంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లెం అంజిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీ చరణ్ రెడ్డి



*కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి అధికారం లోకి రావడంతో సీఎం రేవంత్‌ని కలిసి చరణ్ రెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 20న మండల సర్వసభ్య సమావేశం

**మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్14, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 20న ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఆర్డివో కార్యాలయం వద్ద ఉన్న ఎంపిడివో కార్యాలయంలో ఈ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## జానయ్యకు నివాళి అర్పించిన మదన్‌లాల్



*వైరా, డిసెంబర్14, ప్రభాతవార్త:*

వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నల్లమోతు లక్ష్మీనారాయణ తండ్రి నల్లమోతు జానయ్య మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి నల్లమోతు జానయ్య భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. జానయ్య కుమారులను మదన్‌లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మాదినేని దుర్గాప్రసాద్, కిలారు శ్రీనివాసరావు, మేడూరి రామారావు, మడుపల్లి నాగేశ్వరరావు, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, మాదినేని లక్ష్మణ్, సాయి, ఉపేందర్, వెంకటనారాయణ, ప్రమోద్ ఉన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



*కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లిలో అయ్యప్ప భక్తులకు చిరునోముల నరసింహారావు పద్మావతి దంపతులు, వారి కుమారుడు చిరునోముల శ్రీనివాసరావు కోడలు శ్రీదేవి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా వారి అనుచరుడు, స్థానిక ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు రత్నమ్మ దంపతులు చేతుల మీదుగా చిరునోముల కుటుంబీకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల లక్ష్మణరావు దంపతులను గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తొలుత ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య మృతి తీరని లోటు

*కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ దీవెల రామచంద్రయ్య (86) మృతి చెందారు.



రామచంద్రయ్య వయోభారంతోపాటు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ యజమాని మృతితో భార్య, కుటుంబీకులు విలపించారు. రామచంద్రయ్య మరణ వార్తను తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, కామేపల్లి ఉపసర్పంచ్ రాయల లక్ష్మణరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య లాలు నాయక్, దీవెల రంగయ్య తదితరులు మృత దేహం పై గురువారం పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రామచంద్ర మృతి తీరనిలోటు అని వారి సేవలు మరువలేనివని అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామస్తులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, రైతులు, రాజకీయ పక్షాల శ్రేణులు కూడా నివాళులర్పించారు.

## మూడవ రోజుకు చేరుకున్న తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**

తపాలశాఖ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపాల ఉద్యోగులు తపాఖాల కార్యాలయ ఆవరణంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం మూడవ రోజుకు చేరుకుంది. తపాలశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంకు సేవక్స్, ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక పోస్టల్ కార్యాలయం ఆవరణంలో తపాల ఉద్యోగలు చేపట్టిన నిరవధిక సమ్మె శిభిరాన్ని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్రనాయకులు బండి జయరాజ్, పట్టాభి రామయ్య,లు సందర్శించి సంఘీబావం తెలిపారు. వీరిఇతో పాటు న్యూడెమక్రసి మండల కార్యదర్శి జిసక్రు, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,లు సంఘీభావం తెలిపి సమస్యలు వెంటనే పరిష్కరించాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి మాట్లాడారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్రనాయకులు మాట్లాడుతు పోస్టల్ ఉద్యోగుల పనివేళలు 8గంటలగా నిర్ణయించి, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. టిఆర్సిఏ రేషనల్ ఫిక్సేషన్ సహ కమలేష్‌చంద్ర కమిటి సిఫారస్‌లను వెంటనే అమలు చేయాలన్నారు. డిపార్టుమెంటు సిబ్బందితో సమానంగా జిడిఎస్ లకు గ్రాట్యూవిటి పెంచాలని, పేయిడ్‌లీవ్స్ 180రోజలకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలన్నారు.. జీడిఎస్ కుటుంబ సభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, ఐసిటి డివైజ్‌లను ఉపసంహరించి ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్స్, బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్‌లు బ్రాంచి పోస్టాఫీసులకు కల్పించాలన్నారు. 12, 24, 36, సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మౌలాలి, మహ్మద్ వెంకటేశ్వర్లు, రియాజ్, రామకృష్ణ, జిడిఎస్‌లు జమీలా, అనూష్, అరుణ్, చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, తదితరులున్నారు.




## ఏకలవ్య విద్యార్థులకు దుస్తులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రిన్సిపల్ పీ.వీరస్వామి చేతులమీదుగా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాటి నాగేశ్వరరావు మిత్రుడు సత్తుపల్లి పట్టణానికి చెందిన అడ్వకేట్ టీ.బ్రహ్మజీ ఆర్థిక సహాయంతో 25 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. సింగిల్ పేరెంట్ గల విద్యార్థులకు ఏదైనా సహాయం చేయాలని హిందీ ఉపాధ్యాయుడు తన స్నేహితుడిని అభ్యర్థించగా అందుకు స్పందించిన సత్తుపల్లికి చెందిన అడ్వకేట్ బ్రహ్మజీ తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఈ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పీ.వీరస్వామి మాట్లాడుతూ .. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిణి, విద్యార్థులకు అడ్వకేట్ బ్రహ్మజీ చేసిన సహాయాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం సేవా నిరతి

### -పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం

చర్ల ప్రభాతవార్త:



జక్క సత్తెమ్మ పరదేశిల కుమారుడైన జక్క గోపికి హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లాడంతో ఓపెన్ హార్ట్ సర్జరీ అని తెలియడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వీరి కుటుంబానికి ఆర్థిక భరోసాను అందించాలనే ఉద్దేశ్యంతో పద్మశాలి సేవా సంఘం ద్వారా సేకరించిన రూ.26,500లలో రూ.1,500లను కలివేరులో అగ్ని ప్రమాద బాధితులకు ఇవ్వడం జరిగిందని, గురువారం ఉదయం రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని శెట్టి సాంబ శివరావు చేతుల మీదుగా జక్కా గోపి కుటుంబ సభ్యులకు అందించారు. తదుపరి వైద్య సేవల కొరకు వైద్యులను సంప్రదించి, సోమవారం ఉదయం హైదరాబాద్‌కు పంపే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వలుస లింగమూర్తి, దొడ్డి సూరిబాబు, నీలి ప్రకాష్ పాల్గొన్నారు.

## బడి బయట పిల్లల విస్తృత సర్వే

భద్రాచలంక్రైం ప్రభాతవార్త:

భద్రాచలంలో కాంప్లెక్స్‌ల పరిధిలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్‌లు బడి బయట పిల్లలను గుర్తించుట కోసం సర్వే చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో బడి బయట ఉన్న పిల్లలను ప్రభంద్ పోర్టల్‌లో నమోదు చేసి జాయిన్ చెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమం మధ్యలో మానేసిన విద్యార్థులకు అవగాహన కల్పించి మరల పాఠశాలలో చేర్పించేలా కృషి చెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమంను మండల విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ చేస్తారు. అన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సర్వే చెయ్యడం జరిగింది. దీనిలో భాగంగా భద్రాచలం పరిధిలో సర్వే నిర్వహించిన క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు గోపికృష్ణ, రామకృష్ణ, విజయ్ తదితరులు సర్వే చేశారు.

## టీఎస్‌యుటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



గురువారం ప్రాంతీయ కార్యాలయం భద్రాచలంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల బి.కిషోర్ సింగ్, ఎస్.కృష్ణల సమక్షంలో 10వ మండల మహాసభ మండల అధ్యక్షుడు జే.శ్రీను అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. మండల నూతన అధ్యక్షుడిగా జె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.విజయ్ కుమార్‌లను మహాసభ ఎన్నుకోవడం జరిగింది. సహాధ్యక్షులుగా ఎం.రమేష్ చంద్, ఎస్.ఆశాలత, కోశాధికారిగా జీ.వెంకటేశ్వర్లుని ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శులుగా కొనకంచి శ్రీనివాసరావు, ఏ.రమేష్, బి.పూర్ణ, కొర్సా పుష్పలత, కె.వి రమణమూర్తి, తహరలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కమిటీ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే పొదెం

భద్రాచలం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో వారి కొత్త ఛాంబర్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పొదెం వీరయ్య వెంట అడ్వకేట్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 63వసారి రక్తదానం చేసిన మహమ్మద్ జిందా

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని జయ భారతి హాస్పిటల్‌లో సౌందర్య అనే గర్భిణీ మహిళ ప్రసవం కోసం చికిత్స పొందుతుంది. ప్రసవానికి సరిపడినంత రక్తం లేకపోవడంతో వైద్యులు ఎమర్జెన్సీ గా రక్తం ఎక్కించాలని సూచించారు. గర్భిణీ మహిళా యొక్క బ్లడ్ గ్రూప్ అరుదైన ఓ నెగిటివ్ కావడంతో బ్లడ్ దొరకక ఇబ్బంది పడుతున్న సమస్య షార్ప్ బ్లడ్ ఆర్గనైజేషన్ మహమ్మద్ జిందా దృష్టికి రావడంతో వెంటనే స్పందించి 63వ సారి అరుదైన ఓ నెగిటివ్ బ్లడ్‌ను రక్తదానం చేసి గర్భిణీ మహిళను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతను గైనకాలజిస్ట్ విజయ భారతి అభినందించారు.

## స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, డిసెంబరు 14 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఎన్నుకున్నందున గురువారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## రాజీవ్ నగర్‌లో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు

సారపాక, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం సారపాక పరిధిలో గల రాజీవ్ నగర్‌లో (ఐసీడీఎస్ ప్రాజెక్ట్) అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు చీరలు, పూలు, పండ్లు, కూరగాయాలతో సామూహిక సీమంతాలు నిర్వహించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఐసిడిఎస్ రాజేశ్వరి, ఏఎన్ఎం గోవమ్మ, ఆశా వర్కర్ సంధ్య, నిహారిక ఐటిసి, అంగన్వాడీ టీచర్లు విజయ, నాగవేణి, గర్భిణీ స్త్రీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నెహ్రూ కప్ ఏర్పాట్లు ప్రారంభం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు నిర్వహించనున్న 28వ నెహ్రూ కప్ అంతరాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల ఏర్పాట్లను గురువారం ప్రారంభించారు. క్రికెట్ పిచ్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి మాట్లాడుతూ.. నెహ్రూ కప్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే పిచ్ నిర్మాణం పూర్తి చేసి మైదానాన్ని శోభయమానంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌లో ఆడేందుకు అనేక క్రికెట్ జట్లు ఆసక్తి చూపుతున్నాయని, ఇంకా ఎంట్రీలు పంపాల్సినవారు త్వరగా వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుమ్మలూరి శ్రీనివాస్, కోశాధికారి కుంచాల సదానందం, సభ్యులు లల్లు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో యువగళం పాదయాత్రలో పాల్గొన్న అజీమ్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



విశాఖ జిల్లా నర్సీపట్నం నియోజక వర్గంలో గురువారం జరిగిన యువ గళం పాదయా త్రలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు తనయుడు మాజీ మంత్రి నారా లోకేష్‌తో కలిసి భద్రాచలం పట్టణ వాసి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్ పాదయాత్ర చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తొమ్మిది కిలోమీటర్లు పాదయాత్రలో నడవడం జరిగిందని అజీమ్ తెలిపారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ.. లోకేష్ బాబుతో పది నిమిషాలు మాట్లాడడం జరిగిందని, అక్కడ ప్రజల స్పందన చూస్తే 2024లో తెలుగుదేశం ప్రభుత్వం తప్పకుండా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో విలీన మండలాల్లో పార్టీ తరపున ప్రచారం చేయమని లోకేష్ బాబు అడగడం జరిగిందని, తప్పకుండా చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# తెలిసి తెలియని వైద్యం... నిండు ప్రాణం బలి...

## యాంటీబయెటిక్ ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి
## ఆర్ఎంపీ సూర్యప్రకాష్ వైద్యమే నా భర్తను చంపిందంటూ భార్య రోధన
## 2గంటల పాటు ఉంచుకొని చనిపోయాడంటూ నిర్ధారించారంటూ ఆరోపణ
## ప్రాణాలు తీయటం అలవాటైపోయిందంటున్న స్థానికులు
## సూర్యప్రకాష్ ఇంటి ముందు మృతుడి బంధువులు ఆందోళన

*చింతకాని, డిసెంబర్ 14, ప్రభాతవార్త :* తెలిసి తెలియని ఆర్ఎంపీ సూర్యప్రకాష్ వైద్యం చేసి నిండు ప్రాణాన్ని తీసిన సంఘటన మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడు భార్య జక్కుల భద్రమ్మ, బంధువులు తెలిపిన వివరాల మేరకు.... మండల పరిధిలోని నాగులవంచ







రైల్వే కాలనీకి చెందిన జక్కుల భద్రయ్య (40) అనే యువకుడు గురువారం మధ్యాహ్నం 4గంటల సమయంలో కాళ్ళు, చేతులు నొప్పులు వస్తున్నాయని మా ఇంటి దగ్గర నుంచి బయలుదేరి సమీప పాతర్లపాడు గ్రామంలో ఆర్ఎంపీ సూర్యప్రకాష్ దగ్గరికి వెళ్ళి చికిత్స చేయించుకొని వస్తానని వెళ్ళినాడని వారు తెలిపారు. అలా ఆర్ఎంపీ సూర్యప్రకాష్ దగ్గరికి వెళ్ళిన కొంత సేపటికి నా భర్త భద్రయ్య శవమై కనిపించాడని భార్య బందువులు రోధిస్తున్నారు. ఆర్ఎంపీ సూర్యప్రకాష్ ఇంజక్షన్ ఇచ్చి సెలైన్ పెట్టినాడని, అలా 2,3ఇంజక్షన్‌లు ఇచ్చిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే నా భర్త కొట్టుమిట్టాడుతూ ప్రాణం పోవడం జరిగిందని వారు తెలిపారు. ఆర్ఎంపీ సూర్యప్రకాష్ తెలిసి తెలియని వైద్య నిర్లక్ష్యమే నా భర్త చావుకు కారణమైయ్యాడని, మృతదేహం ఆర్ఎంపీ ఇంటి ముందు ఉంచి బంధువులు , కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఇలా గ్రామంలో ఇది ఆర్ఎంపీ సూర్యప్రకాష్ నిర్లక్ష్య వైద్యానికి కారణం. ఇలా అనేక ప్రాణాలు పొట్టన పెట్టుకున్నాడంటూ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు కలరు.

# అన్నిరంగాల్లో మహిళలు ముందుండాలి

**మరిపెడ, డిసెంబర్14, ప్రభాతవార్త** పురుషులతో సమానంగా స్త్రీలు అన్నిరంగాల్లో ముందుండాలని మరిపెడ సిడిపివో శిరీష అన్నారు. గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జెడ్పిహెచ్‌స్ పాఠశాలలో విద్యార్థినిలకు మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావోపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి బాలికలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలు వారికి ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకొవాలని, అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చూడాలని అన్నారు. పిల్లలు పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి, బాల్యవివాహాల గురించి పిల్లల అక్రమ రవాణా గురించి తెలియజేయడం జరిగిందన్నారు. హెల్ప్‌లైన్ నెంబర్‌లు 1098,181,100, 1930గురించి అవగాహన కల్పించాలమన్నారు.




విద్యార్థులకు స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగాంలో భాగంగా వారికి బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, లైంగిక వేదింపులమీద వ్యాసరచన నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు, ఇతర ఉపాధ్యాయునిలు, ఎసిడిపివో రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ శ్రీలత, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ, సంధ్యారాణి, రాకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేట వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలెక్కింపు

**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి స్వయాన వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామం సమీపాన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత వేట వేంకటేశ్వర స్వామివారికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను గురువారం ఆలయంలో శ్రీమాకుల దేవాలయ ఈఓ కె. వేనుగోపాల్ పర్యవేక్షణలో సిబ్బంది ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణ అధికారిణి నందన ం కవిత మాట్లాడుతు భక్తులు హుండిలో స్వామివారికి సమర్పించున్న కానుకలు మొత్తం 1,23,686 రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు తెలిపారు. ఈహుండీ పైకమును దేవస్థానం ఖాతాలో జమచేయడం జరుగుతుందని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్ చంద్, మర్రిగూడెం పంచాయితీ సర్పంచ్ భూక్యబుజ్జి రాములు, ఆలయ అర్చకులు సిబ్బంది, తదితరులున్నారు.






## ప్రజాభవన్‌లో భట్టి ప్రవేశం

*బోనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సిఎం కోసం ప్రజాభవన్‌ను కేటాయించిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారు జామున గృహ ప్రవేశం సందర్భంగా భట్టి విక్రమార్క, నందిని, కుటుంబ సమేతంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత బిపి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టిని కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు నిర్బంధానికి గురైన ప్రగతి భవన్ ఎట్లా నిర్మించారో బయటి నుండి కూడా చూడలేని పరిస్థితి నుండి సామాన్యుడు అతి సులువుగా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో ప్రవేశించి తమ సమస్యలపై గోడు వినిపించుకునే అవకాశాన్ని కల్పించింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే అని, మున్ముందు అనేక సవాళ్లను ఎదుర్కొని ఈ ప్రభుత్వం సంపూర్ణ విజయవంతం కావాలని కోరారు.

## రమణ గురుస్వామి సంతాప సభ

*బోనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



ఖమ్మంలోని చెరుకూరు తోటలో ఇటీవల మరణించిన పెనుగంచిప్రోలు దేవస్థానం ప్రధాన అర్చకులు మర్రిబోయిన రమణ గురుస్వామి సంతాప సభ గురువారం జరిగింది. శ్రీలక్ష్మి తిరుపతమ్మతల్లి అమ్మవారి సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బోల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా ముందు జ్యోతిని వెలిగించి రమణ గురుస్వామి వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. శ్రీతిరుపతమ్మ అమ్మవారి సేవా సమితి వారు పెనుగంచిప్రోలు దేవస్థానం అర్చకులను గురుస్వాములను సన్మానించారు. సుమారు వెయ్యిమంది స్వాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మర్రిబోయిన రమణ గురుస్వామి తండ్రి గోపాలరావు, వారి కుమారుడు వెంకట్ ప్రసాద్, సూరిబాబు, ద్వారకా రావు, వసంతరావు,గోపికృష్ణ, చలపతిరావు, కాశిరాజు శివకుమార్, తెలంగాణ తిరుపతమ్మ అమ్మవారి సంఘం అధ్యక్షులు కొమ్మినేని రాంబాబు, పోల వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో సంతాప సభలో రమణ గురుస్వామి తండ్రి గోపాలరావు మాట్లాడారు. తమ కొడుకు అకాల మరణానికి తాము బాధ పడుతున్నామని, పెనగంచిప్రోలు దేవస్థానానికి తీరని లోటని రమణ ఆత్మ తమ దగ్గరే ఉందని అన్నారు. తెలంగాణ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సేవా సమితి ఏర్పడానికి ఎంతో కృషి చేశారని వారి ఆశయ సాధన కోసం తమ దేవస్థానం అర్చకులు కూడా అలానే సహకరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సంతాప సభ జరుగుతున్నందుకు ఎంతో బాధగా ఉన్నా అందరూ హాజరై విజయవంతం చేశారని, ఇంతమంది హృదయాల్లో తమ కొడుకు స్థానం ఉండడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి సేవా సమితి ప్రధాన కార్యదర్శి పమినమ గోపి, వెంకటరెడ్డి, వీరబాబు, ముత్తయ్య, శ్రీను, అమ్మపాలెం సైదులు, బసవయ్య, కోదాడ శ్రీను, మరీదు నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**మునగాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త** రైతులు యాసంగి సాగులో తగు జాగ్రత్తలు పాటిస్తూ యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం చలి తీవ్రత పెరగడంతో వరి నారుకు తెగుళ్ల సోకే అవకాశం ఉందని, రైతులు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యవంతమైన పంటను పొందవచ్చని సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేసి రశీదును తీసుకుని భద్రపర్చుకోవాలన్నారు. వ్యవసాయ సాగులో వచ్చే తెగుళ్ల, తీసుకోవాల్సిన నివారణ చర్యలను ఆయన వివరించారు.




# జిల్లాకేంద్రంలో కోతుల హల్ చల్..!

**-భయాందోళనలో ప్రజలు**

*జనగామ టౌన్, డిసెంబరు 14 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాకేంద్రంలో కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణంలోని వీధులలో కోతులు గుంపులు గుంపులుగా వస్తుండడంతో కాలనీవాసులు బెంబేలెత్తిపోతున్నారు. కోతుల బెడదతో ఒంటరిగా బయటకు వెళ్లాలంటే మహిళలు, పిల్లలు జంకుతున్నారు. ఇండ్లలోని ప్రజలు ఏకొద్దిగా ఏమరుపాటుగా ఉన్నా నేరుగా ఇంట్లోకి ప్రవేశించి నిత్యావసర సరుకులు, వండిన వంటపదార్థాలు పట్టుకొని పోవడం పరిపాటిగా జరుగుతుందని, వాటిని అడ్డుకునే ప్రయత్నం ఏంచేసినా మూకుమ్మడిగా దాడులకు దిగుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రోడ్లపై నడుచుకుంటు వెళ్లేవారి



వద్ద ఏవైనా సరుకులు కానీ, తినుబండారాలు ఉంటే వారిపై దాడిచేయడం జరుగుతుందని ప్రజలు వెల్లడిస్తున్నారు. కోతులు వస్తున్నాయంటేనే ఇండ్లలోని మహిళలు, పిల్లలు తలుపులు గడియపెట్టుకుని బిక్కుబిక్కుమనుకుంటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని పట్టణంలో పెరిగిపోతున్న కోతుల బెడద నుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధ్యతలు చేపట్టిన మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు

*పాల్వంచ, డిసెంబర్ 14 - (ప్రభాతవార్త):*



నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం ఛాంబర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రిగా తన ఛాంబర్‌ను ప్రారంభించిన సందర్భంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జీకేవోసీ ఉద్యోగులను స్థానికంగా సర్దుబాటు చేయాలి



*కొత్తగూడెం, డిసెంబర్ 14 - (ప్రభాతవార్త):* జీకేవోసీ ఉద్యోగులు ఎవరు అధైర్య పడొద్దని, స్థానికంగానే సర్దుబాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, టీబీజీకేఎస్ ఎంతో కృషి చేసిందని, రాబోయే రోజుల్లో వీకేవోసీ పర్యావరణ క్లియరెన్స్ అయిన వెంటనే ఓసీని ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని, ఇది కేవలం టీబీజీకేఎస్ సంఘానికి సాధ్యమవుతుందని ఎండీ రజాక్ అన్నారు. ఈ సందర్భంగా టీబీజీకెస్‌ను గెలిపించాలని ఆయన విజ్ఞపినత చేశారు. ఉద్యోగులను కలుసుకొని యూనియన్ చేసిన పనులను వివరించారు.

## హత్యకేసులో ముగ్గురికి జీవితఖైదు

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 14 - (ప్రభాతవార్త):* హత్యచేసిన కేసులో ముగ్గురికి జీవితఖైదును విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. జిల్లాలోని అశ్వారావుపేట సాయిబాబా గుడి వద్ద నివాసం ఉంటున్న మడువు పాపాచారికి 857 చదరపు గజాల ఇంటి స్థలం ఉంది. ఆ స్థలాన్ని అమ్మమని అదే ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం, నాగసోమేశ్వరరావు, చిట్టమ్మతో పాటు షేక్ కమురుద్దీన్‌లు అతన్ని ఒత్తిడి చేశారు. ఆ స్థలం అమ్మకపోతే చంపేస్తామని బెదిరించారు కూడా. 2018 అక్టోబర్ 27న జేసీబీతో చదును చేయిస్తుండగా వీరు అడ్డుకున్నారు. అయితే 28.10.2018న తెల్లవారు జామున వీరంతా కలిసి పథకం ప్రకారం పాపాచారిని హత్య చేశారు. ఈ సంఘటనపై అతని సోదరుడు వెంకటరమణ ఫిర్యాదు చేయగా. కోర్టులో 27 మంది సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముగ్గురికి జీవితఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు.

## గెలుపు లక్ష్యంగా పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

*కొడకండ్ల, డిసెంబరు 14 (ప్రభాతవార్త) :*



మండలంలోని లక్ష్మక్కపల్లి, పెద్దబావితండా గ్రామపంచాయతీలలో నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల జాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలపార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గెలుపు లక్ష్యంగా కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేసి అందరిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టన అధ్యక్షులు రవీందర్, మైనార్టీ సెల్ అబ్దుల్లా, గ్రామపార్టీ అధ్యక్షులు భిక్షం, జంపాల శ్రీను, రవీందర్, రమేష్, భిక్షపతి, కృష్ణ, అంజయ్య, భిక్షపతి, నాగరాజు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

*దేవరుప్పుల, డిసెంబరు 14 (ప్రభాతవార్త) :* దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడు వంగాల చిరంజీవి దశదిన కర్మకు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి, సర్పంచ్ బజ్జూరి అశోక్, నాయకులు చింతరవి, కృష్ణమూర్తి, నర్సింహులు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి అండగా కోడూరు శివకుమార్

*బచ్చన్నపేట, డిసెంబరు 14 (ప్రభాతవార్త) :*



మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన చెక్క హన్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలిచి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్‌సంఘం నాయకులు యాట రామచంద్రయ్య, నాగపురి భిక్షపతి, తేలుశ్రీనివాస్, పిట్టల ఇస్తారి, కుర్రాం వెంకటయ్య, చెక్క కనకయ్య, యాట సాయిలు, కొంక కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు ప్రత్యామ్నాయం కల్పించాలి

**- ఆటో డ్రైవర్ల నిరసన**

*జనగామ టౌన్, డిసెంబరు 14 (ప్రభాతవార్త) :*



కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల లక్షలా దిమంది ఆటోడ్రైవర్లు రోడ్డున పడ్డారని అందుకు ప్రత్యామ్నా యంగా ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆటోడ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాకేంద్రంలో ఆటోడ్రైవర్ల సంఘం జనగామ మండల అధ్యక్షులు ఎన్.నరసింహ ఆధ్వర్యంలో గురువారం పెద్దఎత్తున ఆటోడ్రైవర్లు జనగామ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద నిరసన వ్యక్తంచేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆటో, జీపు, టాటాఏసీ ఇతర వాహనాల డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల లక్షలాదిమంది ఆటోడ్రైవర్లు వీధినపడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైనాన్స్‌ల ద్వారా తీసుకున్న వాహనాలకు నెలనెలా బిల్లులు ఎలా చెల్లించుకోవాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యంతో తాము రోడ్డున పడ్డామని, ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఆటోడ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. నిరసన కార్యక్రమంలో ఆటో, టాటాఏసీ, జీపు ఇతర వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**కొత్తగూడెం, డిసెంబర్ 14:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ప్రభుత్వ శాఖలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖలు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులుగా సెక్రటేరియట్‌లో జరిగిన కార్యక్రమంలో వేద పండితుల ఆశీర్వచనం అనంతరం రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, శీనన్న అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగూడెం నుంచి బయల్దేరి పొంగులేటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలను తొందరగా పరిష్కారం చూపించాలని, ప్రజలు పడుతున్న అనేక



ఇబ్బందులను పరిష్కార మార్గం చూపించాలని, తొమ్మిదిరన్నర సంవత్సరాలుగా ధరణితో పాట్లు పడుతున్న రైతన్నలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, పెద్దన్న సత్యనారాయణరెడ్డి, చీకటి కార్తీక్, ఆంతోటి పాల్ పాల్గొన్నారు.

## ఎస్సీఈఆర్టీ ఎఫ్ఎల్ఎన్ స్టేట్ టీమ్

**జూలూరుపాడు, డిసెంబర్ 14:**



ఎస్సీఈఆర్టీ ఎఫ్ఎల్ఎన్ స్టేట్ టీం, జిల్లా రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరెడ్డి ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల జూలూరుపాడును సందర్శించడం జరిగింది. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలోని విద్యార్థులు సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలు ఎంతవరకు సాధించారు. ఎఫ్ఎల్ఎన్‌లో గల నెగోషినల్ ఆరు సామర్థ్యాలను ఉపాధ్యాయులు అవలంబిస్తున్నారా లేదా, పాఠశాలలో రికార్డులను పరిశీలించడం జరిగింది. మండల ప్రాథమిక పాఠశాల జూలూరుపాడును సందర్శించి అక్కడ ఉన్న ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. వర్క్‌షీట్‌లు దిద్దుతున్నారా లేదా గమనించారు.

## కొత్త రేషన్ ఖార్డులు ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలి

**జూలూరుపాడు, డిసెంబర్ 14:**
రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజల్లో కొత్త ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులు పంపిణీ త్వరితగతిన ఇచ్చే విధంగా కృషి చేయాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్‌పాషా కోరారు. గతంలో సామాన్య ప్రజలు మీసేవా కేంద్రాల్లో రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటే నూతన కార్డుల జారీలో అలసత్వం వహించి అర్హులైన వారికి ఇవ్వడంలో వైఫల్యం చెందారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ఖచ్చితంగా రేషరన్ కార్డు నిబంధన ఉన్నందువల్ల సామాన్య ప్రజలు తీవ్ర స్థాయిలో నష్టపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జెడ్పీ చైర్మన్‌కు సన్మానం

**కొత్తగూడెం, డిసెంబర్ 14:**
జిల్లా పరిషత్ చైర్మన్ అయినా కంచర్ల చంద్రశేఖర్‌రావును సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యా రాంబాబు, రెడ్డెం తులసీరెడ్డి, బత్తుల రమేష్, లింగం సత్యనారాయణరెడ్డి, నిమ్మకాయల సాంబశివరావు, బోడ గణేష్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

**ములకలపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



ములకలపల్లి ఉమా పృధ్వీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్పదీక్షాపరులు, భక్తులు తరలిరాగా వారికి కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి అన్నదానం ఏర్పాటు చేశారు. తొలుత ఆయన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి అయ్యప్పదీక్షాపరుల నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, గాడి తిరుపతిరెడ్డి, సెనగపాటి అంజి, రవి, స్వామి, దుగ్గి సంపత్, సుమిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయాలి

**కొత్తగూడెం, డిసెంబర్ 14:**



షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఎస్సీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో సమావేశం జరిగింది. సింగరేణి రాష్ట్రంలో సగ భూభాగం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు గత ప్రభుత్వాల హయాంలో ఉన్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్లను బీఆర్ఎస్ ప్రభుత్వం జనరల్‌లో కలిపి ఎస్సీ కులాలకు అన్యాయం చేసిందని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర శ్రీనివాస్, రజని అంబేద్కర్, కాకెల్లి సైమన్, గోదా రమేష్, కండే రాములు, శంకర్, మురిపిడి వెంకటేశ్వర్లు, కత్తిబాలకృష్ణలు పాల్గొన్నారు.

## చెక్‌బౌన్స్ కేసులో వ్యక్తికి జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**
చెల్లని చెక్కును ఇచ్చిన కేసులో చెక్కు బౌన్స్ కావడంతో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత గురువారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం పెద్దబజార్‌కు చెందిన అయితా రాజ్యలక్ష్మీ భద్రాచలంకు చెందిన శత్రుఘ్నకుమార్ అనే వ్యక్తికి వ్యాపార నిమిత్తం 2013లో రూ.5 లక్షలు అప్పుగా తీసుకొని ప్రాంసరీ నోటు రాసి ఇచ్చాడు. ఎన్నిసార్లు డబ్బులు అడిగినా ఇవ్వకుండా 2016లో రూ.8,30,00 విలువైన చెక్కును రాజ్యలక్ష్మీకి ఇచ్చాడు. వెంటనే ఆమె తన ఖాతాలో జమ చేయగా ఆ చెక్కులో సరిపడా నగదు లేదని చెప్పారు. దీంతో న్యాయవాది ద్వారా నోటీసులు ఇప్పించినా సమాధానం ఇవ్వకపోవడంతో కోర్టులో కేసు నమోదు చేశారు. కోర్టులో విచారణ అనంతరం నేరం రుజువుకావడంతో శత్రుఘ్నకుమార్ నేరం రుజువు కాగా రూ.8,30,000 చెల్లించాలని తీర్పు చెప్పారు.




## మంత్రి చాంబర్ ప్రారంభోత్సవానికి భాగ్యనగరానికి బయల్దేరిన మండల నాయకులు

**చండ్రుగొండ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



చండ్రుగొండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాలోత్ భోజ్యా నాయక్ మంత్రివర్యులు శ్రీనివాస్‌రెడ్డి సన్నిహితుడు సారేపల్లి శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు పలువురు భాగ్యనగరం బయల్దేరి వెళ్లారు. నూతనంగా మంత్రి బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అధికారికంగా తమ పరిపాలనకు సచివాలయంలో చాంబర్ ఏర్పాటు చేయడంతో గురువారం ఛాంబర్ ప్రారంభోత్సవానికి మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పాల్గొని మంత్రి పొంగులేటికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా మంత్రి, ఎమ్మెల్యేలు బాధ్యతలు చేపట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణలకు పుష్పగుచ్ఛాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోగినబోయిన కోటేశ్వరరావు, బన్నీ, నాగరాజులు పాల్గొన్నారు.

## భరోసా ఇచ్చి పనులు చేయించిన ఎంపీటీసీ


**చండ్రుగొండ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



మండలంలోని తిప్పనపల్లి ఎంపీటీసీ లంక విజయలక్ష్మీ భరోసా ఇచ్చారంటే పనులు చేసి తీరుతారు ... అందుకు ఉదాహరణ గురువారం తిప్పనపల్లి ఎస్సీ కాలనీ వాసులు పలువురు తమ ఊరు నుంచి చెరువు కట్ట మీదుగా స్మశాన వాటికకు అదే విధంగా వివిధ పనుల కోసం చండ్రుగొండ వెళ్లాలన్న ప్రజలకు చెరువు కట్టపై మోకాళ్లలోకి గోతులు ఉండగా చెరువు కట్ట మీద నుంచి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ ఎంపీటీసీకి చెప్పడంతో ఆమె వెంటనే స్పందించి పరిష్కరించారు. వెంటనే ట్రాక్టర్‌తో గ్రావెల్ తోలించి గుంతలు పూడ్చడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకొబడిన ప్రజాప్రతినిధి విజయలక్ష్మీని పలువురు అభినందిస్తున్నారు.

## వంకనంబర్ గ్రామంలో ఆరోగ్యశిబిరం

**చండ్రుగొండ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



మండలంలోని చండ్రుగొండ పీహెచ్‌సీ పరిధిలో ఉన్న పోకలగూడెం హెల్త్ వెల్‌నెస్ సెంటర్ వంకనంబర్ గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్ ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. డాక్టర్ వెంకట్‌ప్రకాష్ బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యం విషయంలో ఆహారం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హెచ్.వెంకట్ ప్రకాష్, ఎంఎల్‌హెచ్‌పీ రమ్య, సూపర్‌వైజర్ ఇమాం, ఏఎన్ఎం సునీత, రమాదేవి, సరోజిని, నాగరత్నం, సునీత, మంగమ్మ, సోనా, నీలావతి, ఆశాలు పాల్గొన్నారు.

# కూర్మావతారంలో పర్ణశాల రామయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం అధ్యయ నోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు గురువారం కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం శ్రీస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు కూర్మావతార విశిష్టతను వివరించారు. దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో, ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్ధనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ



సంబంధమైన దోషాలు తొలుగుతాయని పండితులు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఏలూరుకు చెందిన సప్పా భారతి భాగవతారిణి ఆధ్వర్యంలో నర్తనశాల - హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం



కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారి వరాహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



## గిరిజన ఆశ్రమ పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడా మహోత్సవం

పాల్వంచ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త: ఐటీడీఏ జిల్లాస్థాయి గిరిజన ఆశ్రమ పాఠశాలల (బాలుర, బాలికల) క్రీడా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కిన్నెరసాని క్రీడల పాఠశాలలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు జాతీయ పతాకావిష్కరణ భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ కే.విజయలక్ష్మీలు పాల్గొని ప్రారంభించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేశారు. స్థానిక సర్పంచ్ బొర్ర వీరకుమారి, ఎంపీటీసీ శోభారాణిలు పాల్గొని మాట్లాడారు. దమ్మపేట డివిజన్ నుంచి 132 మంది, పాల్వంచ డివిజన్ నుంచి 98 మంది, ఇల్లెందు డివిజన్ నుంచి 102 మంది, మణుగూరు డివిజన్ నుంచి 102 మంది, దుమ్ముగూడెం డివిజన్ నుంచి 112 మంది, వైరా డివిజన్ నుంచి 80 మంది, ఖమ్మం డివిజన్ నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలి

**-సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ**

చర్ల ప్రభాతవార్త: గత వారం రోజుల కిందట కురిసిన మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన మిర్చి రైతులని ఆదుకోవాలని కౌలు రైతులకి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, మండల నాయకులు కనితి భాను ప్రకాష్ నష్టపోయిన మిర్చి పంటలను పరిశీలించారు. అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం చర్ల మండల లో ఉన్న మిర్చి పంటలు తుఫాను కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలన చేయడం జరిగి నదని అన్నారు. అనంతరం వారు మాట్లా డుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి వడ్డీలకి అప్పు తెచ్చి, పెట్టుబడి పెట్టుకున్న మిర్చి పంటలు తుఫాను కారణంగా ఒక్కసారి నేలమట్టం కావడం తో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే దెబ్బతిన్న పంటల ను సర్వే చేయాలని కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. దేశానికి వెన్నుముక ఆ రైతే అని ప్రలాభాలు పలకటం కాదు, ఈ ప్రభుత్వాలు నేల రాలుతున్న ఈ రైతన్నల పంటలను చూసి ఎందుకు ఈ ప్రభుత్వాలు చలించట్లేదని ప్రశ్నించారు. తక్షణమే నష్టపోయిన పంటలకు సర్వే నిర్వహించి తక్షణమే నష్టపరిహాన్ని రైతులకు అందించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని, పంట నష్ట వివరాల కోసం అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విరిగిడి నరేష్, బుర్ర సమ్మక్క, ఇర్పా సమ్మక్క, బాయమ్మ, అవాల రమణ, రాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మతోన్మాద ప్రమాదంపై పోరాడాలి

**-సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త: దేశంలో బీజేపీ మతోన్మాద ప్రమాదం దూకుడుగా ఉన్నదని, ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి అధికార ప్రయోజనాలను కాపాడుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో మార్చి 3, 4, 5 తేదీలలో మూడు విప్లవ పార్టీలైన పిసిసి సిపిఐ(ఎంఎల్), సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా, సిపిఐ(ఎంఎల్) రివల్యూషనరీ ఇనిషియేటివ్ పార్టీల ఐక్యత కేంద్ర మహాసభ నిర్వహణ ఏర్పాట్లు గురించి నిర్వహించిన జనరల్ బాడీలో పోటు రంగారావు ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. పోటు రంగారావు ప్రసంగిస్తూ.. దేశంలో రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చిన బీజేపీ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని అస్థిర పరిస్థితులను తీసుకొచ్చిందని, ఈశాన్య రాష్ట్రాలను మంత మంటలలో ఉంచుతుందని, కాశ్మీర్‌లో 370, 35ఏ ఆర్టికల్స్ ను రద్దు చేసి స్వయం ప్రతిపత్తి లేకుండా నిరంకుశంగా



వ్యవహరిస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. మూడోదఫాగా బీజేపీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తీసివేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయబోతున్నారని, అందుకు రంగాన్ని సిద్ధం చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జనరల్ బాడీలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకనాల అర్జున్ రావు, ఆవుల అశోక్, సి.వైపుల్లయ్య, ఏ.వెంకటరెడ్డి, జి.రామయ్య, ఆర్.శివలింగం, బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, గంటా శ్రీనివాసరావు, సిహెచ్.శిరోమణి, టీ.ఝాన్సీ, ఆవుల మంతాయి, పి.శోభ, కే.శ్రీనివాస్, కమ్మకోమటి నాగేశ్వరరావు, అన్నదాత జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మణ్, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్వి రాకేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బి.వెంకటేష్, కోలేటి నాగేశ్వరావు, తిమ్మిడీ హనుమంతరావు, పాశం అప్పారావు, ఏ.శరత్, మారుతి మల్లయ్య, పగిడికత్తుల రామదాసు, రెంటాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంకటేశ్వరస్వామిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. శ్రీస్వామి వారి సన్నిధిలో



ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.

## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

**-200 మంది పాస్టర్లకు రూ.3 లక్షలు విలువ గల నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం అందజేత**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




హైదరాబాద్‌కు చెందిన షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాకలో గల సిఎఫ్‌సి ప్రార్ధనా మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. షిలో హు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్, భద్రాచలం ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుకునూరు, వేలేరుపాడు, అల్లూరు సీతారామరాజు జిల్లా ఎటపాక, వి.ఆర్.పురం, కూనవరం, రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలకు చెందిన 200 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ.3లక్షల విలువ గలిగిన నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్ధన కూడికల్లో షిలోము మిషనరీ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ.. క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్ధనలను చేశారు. అదేవిధంగా షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మోజెస్ ములక తల్లి పుష్పమ్మ 85వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్ధన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి.పెద్దారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ సైమన్, పాస్టర్ టీ.జాషువా, బ్రదర్ స్టీవ్ ఏలి యట్ ములక, బ్రదర్ రాజీవ్ రత్నాకర్, షాలేమ్ రాజ్, జాన్ బాబు, మండలాల కోఆర్డినేటర్లు డి.పెద్దారావు, యాకోబు, టీఎం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి

## -మణుగూరు ఏరియాలో సింగరేణి డే ఏర్పాట్లు

## పరిశీలించిన జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రిద్రి స్టేడియం నందు సింగరేణి దినోత్సవ ఏర్పాట్లను ఏరియా జీఎం దుర్గం రామచందర్ గురువారం ఏరియా అధికారులతో కలిసి పరిశీలించారు. అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు ఈసం కృష్ణయ్య, డి. వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, ఎస్. రమేష్, మధుసుదన్, శోభన్‌బాబు, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, ప్రవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# జాంబవవారసుల గ్రూపు ఆర్థిక చేయూత

**ఖమ్మం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం, అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన మాదిగ సామాజిక ఉద్యమకారుడు మందుల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. అతని పెద్ద కూతురు మందుల మాధురి హర్యానా లోని గురుగ్రామ్‌లో ఎస్‌జిటి కాలేజ్‌లో అనస్తీషియా మొదటి సంవత్సరం చదువుకుంటుంది. ఆమె కాలేజ్ ఫీజు రూ.50,000 కట్టవలపి ఉండగా జాంబవవారసులం గ్రూపు సభ్యులు స్పందించగా వచ్చిన 28,000 రూపాయలను ఖమ్మంలో దళితరత్న గద్దల చంద్రయ్య, మడుపల్లి బాబుల చేతుల మీదుగా మందుల మాధురికి అందజేశారు. ఈ కార్యక్రమలో పలిమల రమేష్ బాబు, కోపూరి సుభాష్, పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, ఆరెంపుల అంబేద్కర్‌చ కేదాస్ కిరణ్, మందుల ఉపేందర్, యడెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటిని కలిసిన పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14 :**
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం నందు ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్‌లోకి ప్రవేశం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాస్థాయి యువకళాకారుల ఎంపిక

**కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 14:**
27వ జాతీయ యువజనోత్సవాలు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపికలు ఈ నెల 21వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని, ప్రథమ స్థానం పొందిన కళాకారులను రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు పంపించడం జరుగుతుందని, అక్కడ ఎంపిక చేసిన ఉత్తమ కళాకారులు జనవరి 12 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొంటారని అన్నారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ నెల 19వ తేదీలోపు వారి పేరు, వయస్సు, పుట్టినతేదీ, ఆధార్, అడ్రెస్, ఫోన్ నంబర్, ప్రదర్శన పేరు పేరు మొదలైన వివరాలతో ఈమెయిల్ అడ్రెస్‌కు పంపించాలని కోరారు. మరింత సమాచారం కోసం 9505423226 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# కరాటే విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**



నేషనల్‌కు ఎంపికైన కరాటే విద్యార్థిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అభినందించారు. అండర్ 17 స్కూల్ గేమ్స్ నేషనల్‌కి కొత్తగూడెంకు చెందిన సాయిచరణ్ ఎంపికయ్యాడరు. ఢిల్లీలో జరిగే అండర్ 19 స్కూల్ గేమ్స్‌లో పాల్గొంటారని చెప్పారు. కరాటే కోచ్ శ్రీధర్ వద్ద నాలుగు సంవత్సరాలుగా శిక్షణ పొందుతున్నాడు.

# స్కూల్ గేమ్స్ జాతీయ క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



**కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**
67వ జాతీయస్థాయి పాఠశాలల క్రీడలకు ఎంపికైన జిల్లాకు చెందిన అథ్లెటిక్స్, కరాటే క్రీడాకారులను కలెక్టర్ ప్రియాంక ఆల అభనందించారు. గురువారం ఐడీవోసీని సమావేశ మందిరంలో ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొన్నారు. వేదశ్రీ, మధుప్రియ, శ్రీవిద్యదార, ఆశశ్రీ, పల్లవి, అమ్రిన్, సంగీత, రియాజ్‌పాషా, వర్ధన్, అనీల్, ప్రేంకుమార్, సాయివరుణ్‌లు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 16 నుంచి లక్నోలోజరిగే అథ్లెటిక్స్ లో, కరాటే జాతీయ స్థాయి పోటీల్లో ఈ నెల 15 నుంచి ఢిల్లీలో జరగనున్నాయని చెప్పారు. వ్యాయామ జిల్లా యువజన క్రీడల అధికారి కే.పరంధామరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి స్టెల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సింగరేణికి రావాల్సిన వేల కోట్ల బకాయిలను 27వేల కోట్లను కక్కిస్తాం




## - బీఎంఎస్ నేత మాధవ్‌నాయక్

**కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**
సింగరేణికి రావాల్సిన వేల కోట్ల బకాయిలను రూ.27 వేల కోట్లను కక్కిస్తామని, సింగరేణిని రక్షిస్తామని బీఎంఎస్ నేత పి.మాధవ్‌నాయక్ అన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో ఏరియా వర్క్‌షాప్‌లో ప్రచారం చేశారు. రాంచందర్ అధ్యక్షతన జరిగినసమావేశంలో పవన్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. ప్రాణాలను పణంగా పెట్టి ప్రకృతి నియమాలకు విరుద్ధంగా పనిచేసి ఉత్పత్తి చేసిన బొగ్గును ప్రభుత్వం కొనుగోలు చేసి తమ విద్యుత్ కేంద్రాలకు తరలించి వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా సింగరేణిపై ఆర్థిక భారాన్ని మోపుతుందని అన్నారు. వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా సింగరేణిపై ఆర్థిక భారాన్ని మోపుతుందని, ఇది చాలదన్నట్లు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న సింగరేణి జైపూర్ పవర్ ప్రాజెక్టు ద్వారా ఉతనపత్తి అవుతున్న విద్యుత్‌ను కూడా ప్రభుత్వం పవర్ గ్రిడ్‌కు తరలిస్తుందని, గత అనేక సంవత్సరాలుగా పేరుకుపోయిన కోట్లాది రూపాయలను వెంటనే తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రచారంలో టి.నరేంద్రబాబు, మొగిలిపాక రవి, కాసర్ల మోహన్, అల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు దోషంతో స్థలాన్ని వదిలేశాం

**చంద్రుగొండ, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:**





చంద్రుగొండ జెడ్పీపీఎస్ పాఠశాల ప్రహరీగోడ స్థలం వదిలిపెట్టి కట్టిన నిర్మాణంపై గురువారం వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనం పాఠకులకు విధితమే. పాఠశాల స్థలం వదిలేయడంపై పంచాయతీరాజ్ అధికారులను వివరణ కోరగా... ప్రజలు ఆశ్చర్యపోయేలా వాస్తుదోషం పోవాలని పాఠశాల స్థలాన్ని వదిలేశామని, వారి పారితోషకం ప్రత్యేకంగా ఒప్పుకోకుండా పరోక్షంగా సమాధానం ఇచ్చారు. అధికారులు తీరు చూస్తే మాత్రం వాస్తు దోషం వంకతో తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. చంద్రుగొండ హైస్కూల్‌కు వాస్తుదోషం ఉందో లేదో తెలియదు కానీ అధికారులు దోషం మాత్రం కనపడుతుంది. అందుకు ఉదాహరణ జిల్లా విద్యాధికారులు ఎవరు వచ్చినా అదే పాఠశాలను సందర్శించి సర్వసాధారణమైంది. విద్యార్థుల చదువు, ఉపాధ్యాయుల పనితీరుపై మాత్రమే ధృష్టి పెట్టి పాశాల ఆవరణం తరగతి గదులు నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లు, కిచెన్ షెడ్, ప్రహరీలను పట్టించుకోకపోవడం అధికారుల దోషం కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకొని సదరు కాంట్రాక్టర్ తనకు అనుకూలంగా అధికారులు ఇష్టానుసారంగా పనులు చేపట్టడంతో పాఠశాల స్థలం కాసులకు కక్కుర్తి పడి పక్కింటి వాళ్లకు కలిసొచ్చే విధంగా స్థలాన్ని వదిలేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయినా ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ ఆస్తులకు వాస్తులేంటని మండల ప్రజలు నవ్వుకుంటున్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పూర్వ విద్యార్థులు చెప్పున్నారు.




# ఎన్నో హక్కులు సాధించి పెట్టాం

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14 :*
సింగరేణి ఉద్యోగుల కోసం అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించి పెట్టామని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన గురువారం ఏరియాలోని కేపీయూజీ మైన్ నందు ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. అనుక్షణం సింగరేణి ఉద్యోగుల హక్కుల రక్షణ, సింగరేణి సంస్థ పరిరక్షన కోసం పోరాడే ఏఐటీయూసీని గెలిపించాలని అన్నారు. ఈ నెల 15న మణుగూరు ఏరియా పీవీ కానీల కమ్యూనిటీ హల్ నందు యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని పెద్ద సంఖ్యలో ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మల్లెల రామ నర్సయ్య, ఆవుల నాగరాజు, సురేందర్, సుభాని, సందీప్, రవి, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## రేగా కాంతారావుకు ఎంపి కవిత పరామర్శ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవిత గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును కరకగూడెంలోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. పినపాక నియోజక వర్గంలో ఆయన ఓటమికిగల కారణాలను అడుగితెలుసుకున్నారు. ఈ మేరకు ఎంపి మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రంలో కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్‌పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించలేకపోయారని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ,ఓటములు సహజమని కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వారికి బీఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## ఫలించిన ఏఐటీయూసీ పోరాటం

*అశ్వాపురం,డిసెంబర్14,ప్రభాతవార్త.*



మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా ప్రమోట్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఫలించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా ప్రమోట్ చేస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఏఐటీయూసీ నాయకులు ముఖ్యమంత్రికి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.

## మూడవరోజుకు చేరిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె

*అశ్వాపురం,డిసెంబర్14,ప్రభాతవార్త.*



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర పోస్టల్ సంఘాలు ప్రయత్నించి నప్పటికీ ఫలించక పోవడంతో ఉమ్మడి ఖమ్మం డివిజన్ పరిధిలోని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంయుక్త ఆధ్వర్యంలో గౌతమీనగర్‌లోని పోస్టాఫీస్ ముందు చేపడుతున్న నిరవధిక సమ్మె గురువారం మూడవరోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తమ డిమాండ్లను వెల్లడించారు. 8గంటల పనితో పెన్షన్ సహ అన్ని ప్రయోజనాలు కల్పించాలని, కమలేష్ చంద్ర సిఫార్సులను అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ 5లక్షల రూపాయలకు పెంచాలని, జీడీఎస్‌తో పాటు కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, ఇన్సెంటివ్ కమీషన్ పద్ధతిని రద్దుచేసి ప్రతిపనిని వర్కులోడ్‌కు తీసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, బిజినెస్ టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లపై వేధింపులు ఆపాలని, సత్వర సేవలకై అన్ని బ్రాంచ్‌లలో లాప్‌ట్యాప్‌లు, ప్రింటర్లు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. సమ్మెలో జగన్ ఆనంద్ శశిధర్ పృధ్విరాజు మహేష్ నవీన్‌రెడ్డి వంశీ వెంకటరావు పాల్గొన్నారు.

## 17 నుండి అంబేద్కర్ తృతీయ క్రికెట్ టోర్నమెంట్

*అశ్వాపురం,డిసెంబర్14,ప్రభాతవార్త.*
ఈ నెల 17 నుండి అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మండలస్థాయి డాక్టర్ భీమరావ్ అంబేద్కర్ తృతీయ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గొల్లపల్లి నరేష్‌కుమార్ మురికిపూడి నాగరాజు ఆంగోత్ సురేష్ కొమ్ము మహేష్ తెలిపారు. 16వ తారీఖు మధ్యాహ్నంలోగా ఎంట్రీలు నమోదు చేసుకోవాలని, మ్యాచ్‌లు టెన్నిస్‌బాల్‌తో నిర్వహిస్తామని, ఎంట్రీ ఫీజు 1000రూపాయలు చెల్లించాలని తెలిపారు. ప్రథమ బహుమతి 16వేల రూపాయలు ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ద్వితీయ బహుమతి 12వేల రూపాయలు అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద మరియు గొందిగూడెం సర్పంచ్ పాయం భద్రమ్మ. షీల్డ్‌లు దాన ధర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ స్పాన్సర్ చేస్తున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9110501150, 7780366151, 8106454541, 9906519308 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఆపరేటర్ల సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ అమలు చేయించాలి

**-సీఐటీయూ రాష్ట్ర నాయకులకు ఏరియా ఆపరేటర్లు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్లు గురువారం సీఐటీయూ రాష్ట్ర నాయకులు రాజారావును కలిసి సింగరేణి వ్యాప్తంగా పనిచేసే ఈపి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ అమలు చేయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఎస్టీ నాసర్ పాష, గట్టయ్య, కుమారస్వామి, ఈశ్వర్‌రావు, జానకీ ప్రసాద్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## వైద్యశాలలో పారిశుద్ధ్య పనులు

*పినపాక, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గల ప్రభుత్వ వైద్యశాలలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి వైద్యశాల పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు. అనంతరం పలు గ్రామ పంచాయతీల్లో పర్యటించిన ఎంపిఓ వెంకటేశ్వరరావు ఆయా పంచాయతీల్లో సిబ్బంది నిర్వహిస్తున్న పనులను పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కార్యదర్శులు సిబ్బంది పర్యవేక్షణ జరపాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీకి సంబంధించి పనిముట్లను ప్రయివేట్ వ్యక్తులు వ్యక్తిగతంగా వాడుకోవడానికి ఎటువంటి అనుమతులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల హక్కుల సాధన టీబీజీకేఎస్‌కే సాధ్యం

**-మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14 :*



సింగరేణి ఉద్యోగుల హక్కుల సాధన టీబీజీకేఎస్‌కే సాధ్యమని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన గురువారం ఏరియాలోని కేసీహెచ్‌పీ నందు గెట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగి టీబీజీకేఎస్ అండగా నిలిచి గెలిపించాలన్నారు. గెలిచిన వెంటనే పెర్క్స్‌పై అలవెన్స్, సింగరేణి ఉద్యోగులకు విధించే ఇన్‌కంటాక్స్‌ను తిరిగి చెల్లించేవిధంగా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే జాతీయ సంఘాలు పోగొట్టిన హక్కులను తిరిగి సాధించామని మళ్లీ గెలిపిస్తే అనేక రకాల హక్కులు తీసుకువస్తామని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు అబ్దుల్‌రవూఫ్, వీరభద్రయ్య, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, రాజబాబు, రాజన్, బాలాజీ, రామారావు, ప్రవీన్, పీక శంకర్, అజిత్, ముత్యం, ఆదిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్ రూం ప్రారంభం

*పినపాక, డిసెంబర్ 14, ప్రభాతవార్త*
ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో డిజిటల్ విప్లవం దూసుకు వెళ్లుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ విద్యబోధించే ప్రయత్నంలో భాగంగా గురువారం బయ్యారం క్రాస్‌రోడ్డులో గల ఎక్సలెంట్ బాషా హైస్కూల్‌లో డిజిటల్ క్లాస్ రూంను ఎక్సలెంట్ గ్రూప్‌ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి. ఖాదర్ ప్రారంభించారు. చైర్మన్ ఎండి. ఖాదర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మనవిద్యా విధానాన్ని ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే తమ ఎక్సలెంట్ బాషా హైస్కూల్‌లో విద్యార్థుల కోసం డిజిటల్ క్లాస్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారుగా 100 మంది విద్యార్థులు ఒకే రూంలో కూర్చోవడానికి వీలుగా తయారు చేశామన్నారు. దూరం నుంచి చూసినా స్క్రీన్ కనిపించేటట్లుగా తరగతి గదిని రూపొందించడం జరిగిందన్నారు. తరగతి గతిలో చెప్పిన పాఠాలను తిరిగి డిజిటల్ క్లాస్‌రూంలో బోధించడం వలన తమకు పాఠాలు తేలికగా అర్థం అవుతున్నాయని విద్యార్థులు చెపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎండి. యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఐఎన్‌టీయూసీలోకి క్యూ కడుతున్న తెబొగకాసం నేతలు

## -గడిచిన వారం రోజుల్లో 40మందికి పైగా తెబొగకాసంకు గుడ్‌బై
## -పదేళ్ల తర్వాత ఐఎన్‌టీయూసీ ఊపందుకునేనా..?
## -సార్వత్రిక ఎన్నికల ఫలితాలే రెఫరెండమ్ కానున్నాయా



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి ఎన్నికలు సమీపిస్తున్న వేళ కార్మిక సంఘాలు తమ దైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నాయి..ఈ క్రమంలో ఇటీవలే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా సింగరేణి ప్రాంత నియోజకవర్గాల్లో సైతం కాంగ్రెస్ విజయబాహుటా ఎగరవేసిన విషయం తెలిసిందే..సార్వత్రిక ఎన్నికలను రెఫరెండంగా తీసుకున్న కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ గడిచిన పదేళ్లుగా స్థబ్దతగా ఉన్న విషయం తెలిసిందే..ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరుణంలో గతంలో మాదిరిగానే తెరాసకు అనుబంధంగా ఉన్న తెబొగకాసంకే కార్మికులు పట్టం కట్టారు..అదే తరహాలో ప్రస్తుత ఎన్నికల్లో సైతం కార్మికులు ఆ దిశగానే అడుగులు వేస్తున్నారా అంటే అవుననే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గడిచిన వారం రోజుల్లో కేవలం ఇల్లెందు ఏరియాలో తెబొగకాసం నుంచి భారీగా ఐఎన్‌టీయూసీలోకి వలసలు మొదలయ్యాయి. ఇప్పటికే గనులపై ఐఎన్‌టీయూసీ నాయకులతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని సర్కారు అనుబంధ సంఘంలో ఉండటం వల్ల కార్మికుల సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని గత గుర్తింపు సంఘం మాదిరిగా కాకుండా ఐఎన్‌టీయూసీ కార్మికుల పక్షాన నిలబడిపోరాడుతుందని అందుకు తమదే బాధ్యత అంటూ ఎమ్మెల్యేలు సైతం హామీలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే కార్మికులు ముఖ్యంగా తెబొగకాసంను వీడి ఐఎన్‌టీయూసీ కండువాలు కప్పుకుంటున్నారు. ఐఎన్‌టీయూసీ ఆకర్ష్ మంత్రాతో ముఖ్యనాయకులు సైతం గులాభీ కండువాలను పక్కనబెట్టి కాంగ్రెస్ కండువాలను కప్పుకుంటున్నారు. సింగరేణి ప్రాంతాల్లో కాంగ్రెస్‌కే ప్రజలు, కార్మికులు పట్టం కట్టడంతో ఈ దఫా గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ సత్తాచాటాలని ఐఎన్‌టీయూసీ నాయకులు, కాంగ్రెస్ అధిష్టానం గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. గడిచిన పదేళ్లుగా సింగరేణిలో స్తబ్దతగా ఉన్న ఐఎన్‌టీయూసీ ఒక్కసారిగా ఎన్నికల్లో హాట్‌ఫేవరేట్ కావడంతో గాలి ఐఎన్‌టీయూసీ వైపే వీస్తుందని చర్చ జరుగుతుంది. ఇదిలా ఉంటే సర్కారు సంఘాలను కార్మికులు నమ్మే పరిస్థితి లేదని తెబొగకాసంకు అధికారం కట్టబెట్టి సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఇబ్బందులు పడ్డామని ఈ సారి కార్మికుల పక్షాన నిలబడి పోరాడే ఏఐటీయూసీకే పట్టం కడుతారని ఏఐటీయూసీ నాయకులు పేర్కొంటున్నారు. కండువాలు మారినంత మాత్రాన కార్మికులు ఏఐటీయూసీని మరవబోరని ఎన్నికల్లో ఖచ్చితంగా ఏఐటీయూసీదే విజయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సర్కారు సంఘాలు గుర్తింపు సంఘంగా ఉండి సాధించిన హక్కులేమీ లేవని ఉన్న హక్కులను కాలరాయడంతో పాటు యాజమాన్యానికి ప్రభుత్వానికి తొత్తులుగా మారడం తప్ప మరొక్కటి ఉండదనే విషయాన్ని కార్మికుల్లోకి తీసుకెళ్తున్నారు. ఇటు తెబొగకాసం సైతం గడిచిన రెండు దఫాలుగా కార్మికులు తెబొగకాసంను గుర్తింపు సంఘంగా గెలిపించారని వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కార్మికులకు అనేక ఫలాలను అందించామంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా ఈ నెల 27వ తేదీన జరిగే గుర్తింపు సంఘం ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం పీక్స్ చేరడంతో పాటు కార్మిక సంఘాలు కార్మికులను ఆకర్షించేందుకు అవసరమైన అస్త్రాలను ప్రయోగిస్తున్నారు. అంతిమంగా కార్మికులు ఎవరికి పట్టం కట్టబెడతారో వేచి చూడాల్సిందే.

# వృథాగా తాగు నీరు...పట్టించుకునే వారెవ్వరు

## -పురపాలక సిబ్బందికి తెలిపినా
## పట్టించుకునే నాథేడే కరువు





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

తాగునీరంతా వృథాగా పోతుంది..పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు..విలువైన తాగునీరంతా సంవత్సరం కాలంగా రహదారిపాలవుతున్నా పురపాలక అధికారులు, సిబ్బందిలో మాత్రం ఏ మాత్రం చలనం లేదనే చెప్పొచ్చు.. వృథా నీటిపై సంబంధిత సిబ్బందికి పదుల సార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోవడం లేదు..ఫలితంగా తాగు నీరంతా మురుగుకాలువ, రహదారిపాలు కావడంతో కొంత నీరు పక్కనే ఉన్న గృహాల్లోకి చేరుతుండటంతో ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని 19వ వార్డు సిక్కుల బజారులోని ఈ పరిస్థితిపై ఇప్పటికైనా అధికారులు, పాలకులు పట్టించుకోవాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో పబ్లిక్ ట్యాప్ నీరంతా వృథాగా పోతుండటంతో పాటు తాగునీటి సరఫరా పైప్‌లైన్ సైతం లీకవ్వుతుండటం గమనార్హం. ఇప్పటికైనా పురపాలక సిబ్బంది నిర్లక్ష్యం వీడి విలువైన తాగునీటి వృథాకు అడ్డుకట్ట వేస్తారా లేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో వేచి చూడాలి మరి..

# కార్మికుల సంక్షేమమే తెబొగకాసం లక్ష్యం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తెబొగకాసం పనిచేసిందని కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సంఘం ముందుందని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దిండిగాల రాజేందర్, సంఘం ఏరియా ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్ అన్నారు. ఏరియాలోని జీఎం కార్యాలయం, సీహెచ్‌పీ, వర్క్‌షాప్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫిట్ సమావేశాల్లో వారు మాట్లాడారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా 32 శాతం, కార్మికుల క్వార్టర్లకు ఏసీలు, ఇల్లెందు ఏరియాలోని కార్మికుల బదిలీల నిలుపుదల వంటి అనేక విషయాల్లో తెబొగకాసం విజయం సాధించిందన్నారు. గుర్తింపు సంఘంగా తెబొగకాసం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పని చేసిందని అన్నారు. అధికారం లేకున్నా 2012లో కార్మికులు తెబొగకాసంను గుర్తింపు సంఘంగా గెలిపించుకున్నారని గుర్తు చేశారు. కార్మికుల కష్టసుఖాల్లో తెబొగకాసం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఇల్లెందు ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ విషయాల్లో కార్మికుల సహకారంతో సంస్థను లాభాలబాటలో ముందుకు తీసుకెళ్లామన్నారు. ఈ సమావేశాల్లో నాయకులు గౌస్‌మియా, శ్రీకాంత్, వీరస్వామి, సాంబయ్య, కోటయ్య, రామారావు, అనిల్, విజయ్, రజిని, శారద, దివ్య, అమూల్య, కన్యాకుమారి పాల్గొన్నారు.




# ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:

ఇల్లెందులో రెండు రోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి దర్గా ప్రధాన పూజారి లక్ష్మినారాయణ ఉర్సు ఉత్సవకమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇల్లెందు సత్యనారాయణ పురంలోగల హజరత్ నాగుల్‌మీరా మౌలాచాంద్ దర్గా షరీఫ్ ఉత్సవాలలో ఇల్లెందు ప్రాంతంతో పాటు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారని తెలిపారు. ఈ ఉర్సు వేడుకలను విజయవంతం చేసిన వ్యాపారులు, పురప్రముఖులు, ఇల్లెందు ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు.

# మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన జడ్పీటిసి, సొసైటి ఛైర్మన్



గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గార్ల మండల జడ్పీటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, పిఎసిఎస్ ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పిదప రాష్ట్రరెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార,పౌరసంబందాల శాఖ మంత్రిగా సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో వారు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టి నాయకులు, మాజీసర్పంచ్ జాటోత్ రమేష్, బీరవెల్లి సంజీవరెడ్డి, బుడాన్, మండల నాయకులు, తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సర్వే

నడిగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో ఉపాధ్యాయులు గురువారం ఓఎస్‌సి సర్వే నిర్వహించారు. బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే చర్యలు తీసుకున్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మైనం శోభన్‌బాబు, సిఆర్‌పి గురుస్వామి, ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి ఈ సర్వేలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ బడి బయట పిల్లలను గుర్తించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు సర్వే కొనసాగుతుంది.

## మంత్రి శ్రీధర్‌బాబును కలసిన ఎంఎల్ఏ గండ్ర సత్తన్న



**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గురువారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా పదవి భాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ వెంట డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, బి మదుకర్‌రెడ్డి, పసునూటి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## సీఐటీయుకు ఒక్క అవకాశం కల్పించాలి

**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**

ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటియుని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బి మధు కార్మికులను కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని, వర్క్‌షాప్‌లో గురువారం గేట్ మీటింగ్ బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన నిర్వహించగా బి మధు ప్రసంగించారు. సీఐటియును ఆదరించి గెలిపిస్తే సింగరేణి కార్మికుల స్వంత ఇంటి కలను నెరవేర్చుతామని, పెర్క్స్‌పై ఇన్‌కంటాక్స్ రద్దు చేయిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాల



భర్తీ విషయంలో అవినీతి రాజ్యమేలిందని, ఈ అవినీతి వలన సింగరేణి కార్మిక కుటుంబాలు ఆవేదనకు గురయ్యారని అన్నారు. కోలిండియా మాదిరిగా కార్మికులకు వేతనాలు అందటం లేదని, నిజమైన పాలన జరగాలంటే సింగరేణిలో ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు తోగరి శ్రీనివాస్, పుప్పాల శ్రీకాంత్, ఆనంగి సురేష్, ఆకుదారి రమేష్, గడప శేఖర్, గుడెల్లి శ్రీకాంత్, నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమ్మె



***నడిగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త***

కమలేష్ చంద్ర కమిటీ చేసిన 11 సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు నడిగూడెం పోస్టాఫీస్ ముందు గురువారం సమ్మె చేపట్టారు. 8 గంటల పనితో పాటు పెన్షన్ ప్రయోజనాలను అమలు చేయాలని కోరారు. పెయిడ్ లీవ్‌కు 180 రోజుల వరకు దాచుకుని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని కోరారు. కమీషన్ పద్ధతి రద్దు చేసి జీడీఎస్‌లు చేసే ప్రతి పనిని వర్ క్లోడ్‌కు తీసుకోవాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని సబ్ పోస్టుమాస్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ నజీరుద్దీన్, వీరబాబు, దుర్గాప్రసాద్, అహ్మద్ షరీఫ్, ఉప్పలయ్య, పుల్లయ్య చౌదరి, శరత్, రామనర్సయ్య తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న బాబా

***నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:***

నల్లగొండ పట్టణంలోని పెద్దబండ 20వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాబా ఇటీవల నిర్వహించిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలిస్తే జాన్ పహాడ్ దర్గాకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలవడంతో పాటు రాష్ట్ర రోడ్డు భవనాలు సినీమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గురువారం పెద్దబండ నుండి జాన్‌పహాడ్ వరకు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకున్నారు.

## తిరుమలకుంటలో ఇరుముడి మహోత్సవం



***అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:***

మండల పరిధిలోని తిరుమలకుంట రామాలయంలో అయ్యప్పమాల ధారుల ఇరుముడి మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. గురుస్వామి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన దాదాపు 40 మంది అయ్యప్పలు స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఇరుముడి కార్యక్రమాన్ని జరిపారు. గురుస్వామి కొనకళ్ళ మోహన్‌రావు, పుల్లారావు, శ్రీనివాసరావుల స్వామిల ఆధ్వర్యంలో అర్చకులు రమేష్ ఇరుముడులు కట్టారు. అనంతరం అయ్యప్పను కొండపై దర్శించుకునేందుకు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో సాధు శ్రీను, పర్స రమేష్, ఈశ్వరరావు, హరికృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనాలను పరిశీలించిన ఎంపిడిఓ



***అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:***

మండలంలో నూతనంగా నిర్మితమౌతున్న పంచాయతీ భవనాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. మండల పరిధిలోని రామన్నగూడెంలో పంచాయతీ భవనాన్ని పరిశీలించి గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. మండలంలో మొత్తం 20 పంచాయతీలకు కొత్త భవనాలు మంజూరి కాగా 19 పంచాయతీలలో భవన నిర్మాణాలు జరుగుతున్నాయని అవి వివిధ దశలలో ఉన్నాయని ఎంపిడిఓ తెలిపారు. తిరుమలకుంటలో స్థలం సమస్య వలన అక్కడ నిర్మాణం చేపట్టలేదని పేర్కొన్నారు.

## వాసవిక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



***అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:***

అశ్వారావుపేట వాసవిక్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన నూతన కమిటీ ఎన్నికలో వాసవిక్లబ్ నూతన అధ్యక్షునిగా జల్లిపల్లి దేవరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా కార్యదర్శిగా రావికింద కుమార్ రాజ, కోశాదికారిగా సత్యవరపు బాలగంగాధర్‌లను ఎన్నుకున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 24న అశ్వారావుపేట మండల, పట్టణ ఆర్యవైశ్య నూతన కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని ఆర్యవైశ్య పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి పురుషోత్తమ్, దారా మల్లిఖార్జునరావు, శీమకుర్తి వెంకటేశ్వరావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, బోగవల్లి ప్రసాద్, సంకా ప్రసాద్, ముత్తా సుమాకర్, శీమకుర్తి సుబ్బారావు, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రావు పాల్గొన్నారు.

---






## మండలంలో ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్ పర్యటన



***అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:***

భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్‌జైన్ గురువారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం, బండారుగుంపు గ్రామాల్లో సందర్శించిన ఆయన గ్రామాల్లో ఐటిడిఎ నిధుల ద్వారా కట్టిన గృహాలను, నిర్మించిన రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ గ్రామస్థులతో కొంత సేపు మాట్లాడారు. వినతులను స్వీకరించారు. బండారిగుంపులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. అదే విధంగా రెడ్డిగూడెంలో



ఇండ్లు లేని వారికి గృహాలు మంజూరి చేయాలని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని పంచాయతీ సర్పంచ్ కోరారు. గుండేటి వాగు ప్రాజెక్టు నిర్వహణపై గ్రామస్థులు పిఓకు ఫిర్యాదు చేశారు. అనంతరం పిఓ సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల అందుతున్న మెనూ వివరాలు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఐటిడిఎ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ మాలధారులకు ఇరుముడి



***అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:***

స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గురువారం శివ మాలధారుల ఇరుముడి మహోత్సవం ఘనంగా జరిగింది. పట్టణానికి చెందిన పలువురు శివమాల ధరించి దాదాపు 41 రోజులు దీక్ష చేపట్టారు. వీరికి దేవాలయంలో గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరిగింది. అనంతరం స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

## కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

***అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:***

పలు డిమాండ్‌ల సాధనకై గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుది. ఈ క్రమంలో బుధవారం స్థానిక తపాలా కార్యాలయం వద్ద చేపట్టిన కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులన్నింటిని అమలు చేయాలని, 8గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను కల్పించాలని, సీరియార్టీలను బట్టి ఇంక్రిమెంట్‌లు, పదోన్నతులు కల్పించాలని, ఇన్సూరెన్స్ కవరేజీ రూ.5లక్షలకు పెంచా లని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూర్వాసరావు, నవీన్, లాల్‌అహ్మద్, శ్రీకాంత్, ఫైజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

***కారేపల్లి,డిసెంబర్ 14, (ప్రభాతవార్త) :***
మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ బలరాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న వైరా శసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఇటీవల కుటుంబ సభ్యులను సరామర్శించారు కాగా గురువారం బలరాం దశదిన కార్యక్రమానికి ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ మేదరి వీర ప్రతాప్ (టోనీ)



అధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా బియ్యం వితరన గా అందజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, కమలాపురం సర్పంచ్ గుగులోతన పద్మ, మాజీ ఎంపీటీసీ బానోత్ రామచందర్, సీనియర్ నాయకులు బానోత్ రాందాస్, గుగులోత్ బిక్కులాల్, వాంకుడోత్ బాబా, కృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, మైనారిటీ సెల్ నాయకులు జాని, షబ్బీర్, జీ. గాంధీ, వీ. గాంధీ, వీ. రాంబాబు, మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఫోటో: అవగాహన కల్పిస్తున్న దృశ్యం(కెడిడి 04)

***అనంతగిరి, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)***
నిత్యం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చుని సిరి ఫౌండేషన్ చైర్మన్ మెలుగూరి గోపి అన్నారు. మండలంలోని చనుపల్లి గ్రామంలో గురువారం చిరుధాన్యాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 1960లో హరిత విప్లవం తరువాత భారతదేశంలో చిరుధాన్యాల సాగు, వినియోగం క్షీణించిం దన్నారు. ప్రతి ఒక్కరు తమకున్న వ్యవసాయ భూములు కొద్ది పాటి భూములలో చిరుధాన్యాల సాగు చేపట్టాలన్నారు. రాగులు, కొర్రలు, అండు కొర్రలు, సామలు, అరికలు, జొన్నలు తదితర పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, రసాయన రైతాంగం చేయాలని వివరించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు తీసుకునే రసాయనిక భోజనంతో పలు రకాల జబ్బులు సోకుతున్నాయన్నారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం గా ఉండవచ్చన్నారు. భవిష్యత్ తరాల వారు ఆరోగ్యంగా ఉండాలంటే ఇప్పటి నుండే చిరుధాన్యాలు సాగు చేయాలని, ఆహారంగా తీసు కోవాలన్నారు. 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ



చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, నాగయ్య, నల్ల భీమారెడ్డి, కల్లెం కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

***నడిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)***
మండలంలోని చాకిరాల గ్రామంలో గురువారం బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అభయాంజనేయస్వామి ధ్వజ స్తంభం, నాభిశిల, ముత్యాల పంచమేశ్వర అమ్మవారి స్థిర మంత్ర విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, దేవతా మంత్ర హోమాలు, గర్తనా్యసం, బీజన్యాసం, మంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, దిష్టి కుంభం, పూర్ణాహుతి, ఆశీర్వచన కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. వేద పండితులు శంభుని వెంకటప్రసాదశర్మ, సూరావజ్ఝల రామకృష్ణశర్మ, అన్నావజ్ఝల ప్రసాద శర్మలు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో అన్నదానంలో పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ వీరస్వామి, మాజీ సర్పంచ్ మొగలగాని వెంకటేశ్వర్లు, అనిల్, అశోక్, రవి, రాంపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి కుప్పలు పెట్టి వదిలేశారు

***మునగాల, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)***
మండల కేంద్రంలో మట్టి కుప్పలను పెట్టి వదిలేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన మునగాలలో గ్రామపంచాయితీ పాలకవర్గం మురుగు కాలువ పూడికతీతలో భాగంగా తీసిన కాలువలను రోడ్లపై కుప్పలుగా ఏర్పాటు చేయడం మినహా వాటిని తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దుర్వాసనతో పాటు నిత్యం రహదారిపై బురదమయంగా మారింది. ఇదిలా ఉంటే పరిసరాల పరిశు భ్రతలో భాగంగా మురుగు కాలువల పూడిక తీయాలని ప్రభుత్వం నుండి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామపంచాయితీ పాలకవర్గం, కింది స్థాయి సిబ్బంది నిర్వహణ లోపం ప్రజలకు శాపంగా



మారింది. దుర్వాసన, దోమల బెడదతో గ్రామస్తులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్‌కు విన్నవించినా స్పందన లేకపోవడంతో గ్రామస్తులు మిన్నకుండిపోతున్నారు.

## న్యాయమైన తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



***కారేపల్లి, డిసెంబర్ 14, (ప్రభాతవార్త) :***
తపాలా గ్రామీణ ఉద్యోగుల సమస్యలు న్యాయమైనవని, వాటి వెంటనే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐజిడిఎస్‌యు యూనియన్ హైదరాబాద్ సర్కిల్ కార్య దర్శిబండి జయరాజు, జిల్లా అధ్యక్షులు పట్టాభి రామయ్య గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారానికి మూడవ రోజుకు చేరింది. ఉద్యోగుల నిరసన దీక్షలో వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె చేస్తామన్నారు. ప్రభుత్వం తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు పెంచాలని, గ్రాజివిజీ రూ. 5 లక్షలకు పెంచాలని, ఉద్యోగితో పాటు కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్.కె మౌలాలి, ఎండి మహమ్మద్, కారేపల్లి మండలానికి చెందిన నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తాత అచ్చారావు, బసరాజు రామకృష్ణ, ఎండి రియాజ్ తో పాటు 22 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించండి



***కారేపల్లి,డిసెంబర్ 14, (ప్రభాతవార్త) :***
18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని కారేపల్లి మండల తహసీల్దార్ వి. సురేష్ కుమార్ గురువారం బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని ప్రతిఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఓటర్ లిస్టులో మరణించిన వారి పేర్లు తొలగించాలని, అలాగే రెండు పేర్లు ఉన్న వారిని కూడా గమనించి తొలగొంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి, ఆర్ఐ నరసింహారావు, జార్జి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ దంపతులను కలిసిన నాయకులు

***నడిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)***
రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని హైద్రాబాద్‌లో వారి నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. జడ్పీటీసీ, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయా సంఘం చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన ఉదయశ్రీ, నాయకులు గుండు విజయ రామారావు, శ్యామ్ తదితరులు వారిని కలిసి అభినందించారు. కాంగ్రెస్



ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు.

# అక్రమ గ్రావెల్ త్రవ్వకాలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**- జేసిబి, రెండు టిప్పర్లు స్వాధీనం..**

*పెనుబల్లి, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని లింగగూడెం రెవిన్యూ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ మట్టి త్రవ్వకాలు నిర్వహిస్తున్న వ్యక్తులను గురువారం రెవిన్యూ శాఖ అడ్డుకుంది. లింగగూడెం సమీపాన గల చిట్యాల బోడు 331 ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న సంఘటనపై రెవిన్యూ సమాచారం మేరకు తహశీల్దార్ ప్రతాప్ ఆదేశాల మేరకు ఆర్ఐ అక్బర్ సంఘటనా స్థలానికి చేరుకుని గ్రావెల్ నింపేందుకు సిద్ధంగా ఉన్న రెండు టిప్పర్లను, జేసిబిని అదుపులోకి తీసుకుని ఎంఆర్వో కార్యాలయానికి తరలించారు. అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు మైనింగ్ డిపార్ట్‌మెంట్ శాఖాపరమైన చర్యల కోసం సమాచారం ఇవ్వనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. సమీపంలో గ్రీన్ ఫీల్డ్ రహదారికి తోలుతున్న టిప్పర్ల అదునుగా భావించిన అక్రమ గ్రావెల్ తరలించేందుకు చిట్యాల బోడు కేంద్రంగా చేసుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. రెవిన్యూ, మైనింగ్ అధికారులు కల్పించుకుని అక్రమ గ్రావెల్ త్రవ్వకం దారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆదర్శ పాఠశాలలో బాలికల సాధికారతపై వర్క్‌షాప్

*పెనుబల్లి, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని టేకులపల్లి ఆదర్శ పాఠశాలలో గురువారం బాలికల సాధికారత అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నందు బాలికా సాధికారత క్లబ్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సీఐ హనూక్ ముఖ్య అతిథిగా పాల్గొని బాలికా సాధికారతపై ప్రసంగించారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే అనేక సమస్యలను ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేస్తూ, బాలికలకు గల చట్టపరమైన రక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. నాగరాజు, కె. కిషోర్, నరసింహారావు, రఘునందన్‌రెడ్డి, దుర్గా భవాని, నవీన, ప్రియ సుధ, సత్యకుమారి, రెహమత్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వైద్యపరీక్షలు



*కల్లూరు, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి తదితర గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులకు గ్రామ పంచాయితీల ఆవరణలో కార్మికులకు 50 రకరాల వైద్యపరీక్షలు బిపి, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్ తదితర వైద్యపరీక్షలు సి అండ్ సి ఆరోగ్య హెల్త్ ల్యాబ్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల ఫలితాలు వారం రోజుల్లో కార్మికులకు నేరుగా అందజేయబడుతాయని తెలిపారు. వారికి పెద్దకోరుకొండిలోని ప్రముఖ వైద్యులు వేము గంగరాజు, చిన్నకోరుకొండి సర్పంచ్ నామా రాధమ్మలు సహకరించారు. కార్యదర్శులు మౌనిక, రాజ్యలక్ష్మి, పాలక బృందం కార్మికులు పాల్గొన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు రాజ్యలక్ష్మి, అనీల్, ఇందిరా, చంద్రలేఖ, దివ్యలు వైద్యపరీక్షలు నిర్వహించారు.


## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన కోదాడ విద్యార్థులు



*కోదాడ రూరల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*

పాఠశాల క్రీడా సంస్థ ఆధ్వర్యంలో గురువారం చిట్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. కోదాడ తేజ విద్యాలయకు చెందిన 9వ తరగతి విద్యార్థులు గౌతం కృష్ణారెడ్డి, మాదుగుల వివేక్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు హైదరాబాద్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారు. విద్యార్థులకు ఎస్‌జిఎఫ్ జిల్లా చెస్ ప్రతినిధులు వాసుదేవరావు, కరుణాకర్‌రెడ్డిలు సర్టిఫికెట్‌లు అందజేశారు. విద్యార్థులను తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి అభినందించారు.

## శ్రీ మహాగణపతి సుబ్రహ్మణ్యస్వామి మందిర చతుర్థ వార్షికోత్సవం



*తల్లాడ, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*

స్థానిక కొత్తగూడెం రోడ్‌లో వేంచేసి యున్న శ్రీ మహాగణపతి సుబ్రహ్మణ్యస్వామి మందిరంలో చతుర్థ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేది ఆదివారం ఉదయం గం. 6.45 ని.లకు మంగళ వాయిద్యాలతో మంగళ తోరణం కట్టుట, గోపూజ, గణపతి పూజ, పంచామృత అభిషేకములు, హోమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 18వ తేది సోమవారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ఉదయం గం. 6.55 ని.లకు కావడి సేవ, స్వామి వార్ల పల్లకీ ఊరేగింపు అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహా అన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మత్స్య సహకార సంఘం ఎన్నిక వాయిదా

*కల్లూరు, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*

కల్లూరు మండల పరిధిలోని మత్స్య సహకార సంఘం ఎన్నిక వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి ఎన్‌వివిఎస్. ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర కో-ఆపరేటివ్ ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి గురువారం తెలిపారు. 18న ఎన్నిక జరగాల్సి ఉండగా జాబితాలో తప్పుల తడకలు ఉన్నాయని ఆరోపిస్తూ ఎన్నికల అథారిటీ వారికి ఒక వర్గం ఫిర్యాదు చేయడంతో వాయిదా పడినట్లు గ్రామంలో చర్చనీయాంశమైంది.

## విద్యుత్ మోటార్ల చోరీ

*నడిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని చాకిరాల గ్రామ శివారులో సాగర్ ఎడమ కాలువపై రైతులు వ్యవసాయం నిమిత్తం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం చోరీకి పాల్పడినట్లు రైతులు పేర్కొన్నారు. 8 మోటార్లు చోరీకి గురైనట్లు రైతులు శ్రీను, రమేష్, లింగరాజు తదితరులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన



*కల్లూరు, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో మల్లికా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్‌డిఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బానోతు దర్గయ్య, ఏపిఎం వెంకట రామారావులు సందర్శించారు. అలాగే కొర్లగూడెం గ్రామంలో స్వర్ణభారతి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీసీలు షేక్ ఫాతిమా, వాడపల్లి వెంకట్రావమ్మ, రామలక్ష్మి, కోటేశ్వర, శివ, సభ్యులు వాసిని నారాయణరావు, రైతులు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పైప్‌లైన్




*కల్లూరు, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*

కల్లూరు జాతీయ రహదారి ప్రక్కన కిష్టయ్య బంజర్ రోడ్డుకి ఎదురుగా ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ గత రెండు సంవత్సరాల నుండి లీక్ అవుతున్నా గానీ మిషన్ భగీరథ కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ మండలంలో అనేక చోట్ల లీక్‌లు అవుతున్నా కానీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడని పలువురు ఆరోపిస్తున్నారు. బిల్లుల చెల్లింపులో జాప్యం లేదని, పనులు మాత్రం ఎందుకు నడవటం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

## భూ వివాదంలో తండ్రీ కొడుకుల ఆత్మహత్యాయత్నం





*పెనుబల్లి, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని వి.ఎం. బంజర్ శివారులోని సోమ్లానాయక్ తండాకు చెందిన తండ్రీ కొడుకులు బాణోతు మిట్టు, బాణోతు కృష్ణ ఇద్దరు పురుగు మందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జున సాగర్ కాలువకు ఆనుకుని బాణోతు మిట్టు, కృష్ణలకు వరి పొలం ఉంది. అయితే గతంలో నాగార్జున సాగర్ కాల్వకు సంబంధించిన ప్రభుత్వ భూమి ఉందని అధికారులు ధృవీకరించారు. అది పోను మిగిలిన భూమిలో వారు వ్యవసాయం చేసుకుంటున్నారు. గురువారం అయ్యప్పస్వామి భక్త బృందం అది ప్రభుత్వ స్థలం అని, అక్కడ అయ్యప్ప ఆలయ నిర్మాణం చేసుకుంటామని చెప్పి ప్లెక్సీ పెట్టేందుకు ప్రయత్నించగా ఆవేదనకు గురైన తండ్రీ కొడుకులు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు పెనుబల్లి ఏరియా వైద్యశాలకు తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. వీరిలో కుమారుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. వియం. బంజర్ పోలీస్‌లను వివరణ కోరగా మాకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని పోలీస్‌లు తెలిపారు.

# సింగరేణిని రక్షించుకుందాం....

## సింగరేణి మనుడ సాధించాలంటే బీఎంఎస్‌ను గెలిపించాలి

**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థను రక్షించుకోవాలంటే వచ్చే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఎంఎస్‌ను గెలిపించాలని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ కోరారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6, కేఎల్‌పిలలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. 2014లో సింగరేణి మిగులు నిధులు 3500 కోట్లు ఉండగా నేడు సింగరేణి బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు 10800 కోట్లు, సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు 26700 కోట్లు ఉందని, తెలంగాణ సాధించుకొని కేసిఆర్ సింగరేణిని నిండా ముంచారని ఆరోపించారు. 2014 నుండి 2023 వరకు ప్రగతి భవన్‌కు పిలిచి సింగరేణి కార్మికులకు ఉద్యోగ అవకాశాలు పెంచే నూతన గనులను చేపడతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. సింగరేణిలో నడుస్తున్న అండర్‌గ్రౌండ్ గనులను కేసిఆర్ ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తుంటే నోరు మెదపని టీబీజీకేఎస్, ఏఐటియుసిలు ఇప్పుడు ఏ విధంగా కార్మికుల ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. సింగరేణిలో బిఎంఎస్ అధికారంలోకి రాగానే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి చేసే ప్రవేట్ విధానంను పూర్తిగా రద్దు చేస్తుందని, కార్మికుల ఉద్యోగ భద్రతను కల్పిస్తామని, ఈ ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు



వేసి గెలిపించాలని కోరారు. గుర్తింపు సంఘంగా అధికారంలోకి రాగానే ఇన్‌కంటాక్స్ రియంబర్స్‌మెంట్ అమలు చేస్తామని, స్వంత ఇంటి స్థలం, రిటైర్ట్ కార్మికులకు అధికారులతో సమానంగా 25 లక్షల సీపీఆర్ఎంఎస్ స్కీం అమలు చేస్తామని, నూతన బొగ్గు బ్లాకులను తీసుకువస్తామని, సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా వేతనాలను చెల్లిస్తామన్నారు. కార్మికుల మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని, ప్రభుత్వం బకాయి పడిన వేల కోట్లను వసూలు చేస్తామని, మెడికల్ బోర్డు అవినీతి కుంబకోణంను పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, డిస్మిస్ అయిన కార్మికులకు షరతులు లేకుండా తిరిగి విదులకు తీసుకునే విధంగా యాజమాన్యంను ఒప్పిస్తామని, బొగ్గు ఆధారిత పరిశ్రమల స్థాపన చేస్తామని అప్పాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ గేట్ మీటింగ్‌కు కేటికే 6వ గనిలో ఫిట్ సెక్రటరి కెక్కెర్ల కార్తీక్, కేఎల్‌పిలో ఫిట్ సెక్రటరీ యూసుప్ అద్యక్షత వహించగా నాయకులు సుజేందర్, రేనుకుంట్ల మల్లేష్, బత్తుల స్వామి, పాండ్రాల మల్లేష్, పునిత్, తాండ్ర మొగిలి, భాస్కర్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, శ్రీనివాస్, కొత్తూరి మల్లేష్, సమ్మయ్య, అల్లం శ్రీనివాస్ పాల్గోన్నారు.

# విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డెమొక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 1వ తారీఖున ఉపాధ్యాయులకు వేతనాలను అందజేయాలని, జీవో నెంబర్ 317 ద్వారా వేర్వేరు జిల్లాలకు బదిలీ అయిన ఉపాద్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ప్రస్తుతం సబ్జెక్ట్ టీచర్లు లేని పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించి, వెంటనే డీఎస్సీ ద్వారా రెగ్యూలర్ టీచర్ల నియామకం చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్, పీఆర్సీ, డీఏ ఏరియర్స్ చెల్లించాలని, పిఆర్‌సి కమిటీతో పిట్మెంట్ నిర్ణయించి వెంటనే అమలు చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరుతున్నందున అమలు చేయాలని కోరారు. ఈ కార్యవర్గ సమావేశంకు జిల్లా అద్యక్షులు రమణారెడ్డి అద్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి




తిరుపతి, నాయకులు శ్రీనివాసరెడ్డి, సమ్మయ్య, తిరుపతిరెడ్డి, వీరేశం, వీరన్న, గోవర్ధన్, విజయ్, రాంబాబు, సారంగపాణి, సిరాజుద్దిన్, శ్రీనివాసరావు, సంపత్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, బిక్షపతి పాల్గోన్నారు.

# ప్రైవేటీకరణతో సింగరేణికి ప్రమాదం



**ప్రశ్నించే గొంతుక ఏఐటియుసి సంఘం**

**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**

ప్రవేటీకరణతో సింగరేణికి ప్రమాదకరమని, నూతన గనులను చేపట్టకపోతే సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో గురువారం ఫిట్ సెక్రటరీ కరీముల్లా అద్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించగా రమేష్ మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘంగా కొనసాగిన టీబీజీకేఎస్ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, కేవలం పైరవీ సంఘంగా మారిందని, యాజమాన్యంకు అనుకూల సంఘంగా వ్యవహరించిందని అన్నారు. ఇప్పటి వరకు సింగరేణిలో లాభాల వాటా, బోనస్ వంటి అనేక హక్కులను కాపాడిన ఘనత ఏఐటియుసి మాత్రమే దక్కుతుందని అన్నారు. టీబీజీకేఎస్ కనీసం స్ట్రక్చర్ వంటి సమావేశాలను సైతం నిర్వహించలేకపోయిందని, ఏనాడు కార్మికుల సమస్యలను పట్టించుకున్న పాపానా పోలేదన్నారు. నిరంతరం కార్మికుల పక్షాన నిలిచింది కేవలం ఎర్రజండా సంఘం మాత్రమే అని గుర్తు చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏఐటియుసిని గెలిపిస్తే కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి రాంచందర్, గంగసారపు శ్రీనివాస్, తోట రాంచందర్, నూకల చంద్రమౌళి, పి శ్రీనివాస్, పి నారాయణ, అల్లి చేరాలు, పాల్గోన్నారు.




# మేలు జాతి పశుసంపదతో ఆర్థికాభివృద్ధి సాధించండి



***నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:***

మేలు జాతి పశు సంపదను రైతులు అభివృద్ధి చేసుకుని తద్వార అధిక పాల ఉత్పత్తులను పెంచుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలని నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయ్‌రెడ్డి వెల్లడించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, రాజేశ్వరపురం పశువైద్య శస్త్ర చికిత్సకుల ఆధ్వర్యంలో గురువారం మూటాపురం గ్రామం నందు నిర్వహించిన గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిభిరం విజయవంతమైంది. ఈ శిభిరంలో 31 పశువులకు గర్భకోశ వ్యాధులను పరీక్షించి చికిత్సలు చేసారు. అలాగే, 38 లేగ దూడలకు నట్టల మందు త్రాగించారు. 25 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు జరిపి వైద్యం సేవలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయ్‌రెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిభిరంలో మూటాపురం గ్రామ సర్పంచ్ భూక్య రాంబాయి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జే.శంకరయ్య, గోపాలమిత్రలు వి.నరేష్, తాజ్‌పాషా, పాండు రంగయ్య, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# మృత కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూపాలపల్లిరూరల్, డిసెంబర్14, ప్రభాతవార్త**

నేతకాని కులస్తులకు ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తామని తెలంగాణ నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అద్యక్షుడు జనగాం సురేష్, యూత్ అద్యక్షులు గజ్జేరాజ్‌కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన జాడీ లక్ష్మీనారాయణ కుటుంబాన్ని గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, కావేరి, అర్జున్, దుర్గం రాజసమ్మయ్య, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# మృత కుటుంబానికి పరామర్శ



**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గ యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి అప్పాల శ్రీనివాస్ భార్య రజిత అనారోగ్య కారణాలతో మృతి చెందగా గురువారం యూత్ కాంగ్రేస్ జిల్లా అద్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి పరామర్శించారు. మృత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యంను అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షుడు నగునూరి రజనీకాంత్, ఉడుత మహేందర్, ఉప్పుగల్ల కిషోర్‌రెడ్డి, బెంబడి సురేష్, ప్రవీణ్, విజయ్, రాజు పాల్గోన్నారు.

# కూర్మావతారంలో భక్తులకు అభయమిచ్చిన రామయ్య







**-మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు వరాహావతారంలో దర్శనమివ్వనున్న భద్రాద్రి రామయ్య**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం ప్రారంభమైన అధ్యయనోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి దశవతారాలలోని రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు కూర్మావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్ధం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి కూర్మావతార విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా రామభద్రాచార్యులు ప్రసంగిస్తూ .. దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో, ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలుగుతాయని భక్తులకు వివరించారు. కూర్మావతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారు శుక్రవారం వరాహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను తన్మయత్వంతో పులకరింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీరామ భక్త భజన మండలి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మిథిలా స్టేడియంలో 2 గంటల నుండి 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన బీ.లక్ష్మీనారాయణ భగవతార్ గోదాదేవి కళ్యాణ హరికథ వినిపించారు. ఈ హరికథ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పాల్గొని ఆలకించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 5.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన కార్తికేయ కూచిపూడి నాట్యాలయం నుండి కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. 5.30 నుండి 6 గంటల వరకు భద్రాచలంకు చెందిన కే.వాణిరామ్ సంగీత కచేరి భక్తులను మంత్రముగ్గులను చేసింది. 6 గంటల నుండి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన విద్యాగౌరి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 6.30 నుండి 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన కుప్ప సత్యవల్లి ఆధ్వర్యంలో గాత్ర కచేరి, 7 గంటల నుండి 7.30 వరకు భద్రాచలంకు చెందిన జీ.లాస్యప్రియ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 7.30 గంటల నుండి 8 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శర్వాణీ బల్లమూడి ఆధ్వర్యంలో సంగీతం, 8 గంటల నుండి 8.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన యూ.వరలక్ష్మి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం ,8.30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శర్వాణి, కార్తీకల ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు తెనాలికు చెందిన శ్రీవరలక్ష్మి నాట్య మండలి వారి గయోపాఖ్యానం - నాటక ప్రదర్శన కే.సోమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగగా ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను తన్మయత్వంతో పులకరింపజేశాయి.

**-వరహావతారం విశిష్టత**

ప్రజాసృష్టి చేద్దామనుకున్న స్వయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోక కంఠకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుండి విముక్తులవుతారని వేదపండితుల ఉవాచ.

## మూడవ రోజు తపాలా సిబ్బంది సమ్మె

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తపాలా శాఖకు చెందిన ఇండియన్ జేఏసీ పిలుపు మేరకు దుమ్ము గూడెం మ ండలంలోని గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె గురువారం మూడవ రోజుకు చేరుకుంది. దుమ్ముగూడెం పోస్టు బ్రాంచ్ కార్యాలయం వద్ద జరిగిన సమ్మె శిభిరంలో నాయకులు మాట్లాడుతూ .. గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సమ్మె శిభిరంలో ఏఐజీడీఎస్‌యూ, ఎన్‌యూజీడీఎస్‌యూ నాయకులు, పలువురు ఏబీపీఎంలు, బీపీఎంలు, గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల అటవీ గ్రామం చెన్నాపురంలో వైద్య శిబిరం

**చర్ల ప్రభాతవార్త:**

చర్ల మండలం సత్యనారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న చెన్నాపురం గ్రామంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో ఇంటి, ఇంటి సర్వే, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 6 జ్వరం కేసులు నమోదయ్యాయని, 45 సాధారణ వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ సత్యనారాయణ, హెచ్ఈఓ బాబురావు, హెల్త్ అసిస్టెంట్‌లు సుబ్బారావు, వేణు, వరప్రసాద్, రాజేశ్వరి, కవిత, ఆశా, దేవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి నాయకులు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాదులోని గురువారం ప్రగతి భవన్‌లో గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా మంత్రి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార మంత్రి పొంగులేటి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సచివాలంలో తనకు కేటాయించిన కొత్త ఛాంబర్‌లోకి గురువారం ప్రవేశిస్తూ ఆయా శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా సందర్భంగా పిసిసి సభ్యులు డాక్టర్ చంద్ర సంతోష్ కుమార్, తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ



భద్రాద్రికొత్తగూడెం జిల్లాల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, కొమ్ము నాగేంద్ర తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
వేంసూరు,
ఏన్కూరు
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364